www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -225 సోమవారం17 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# రాజ్యాంగ సవరణ అవసరమే..!



## ఎస్సీలకూ క్రీమీలేయర్ ఉండాల్సిందే

### సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యలు

ఆ తీర్పు ఇచ్చినప్పుడు నన్ను తీవ్రంగా విమర్శించారు

అయినా తీర్పునకు కట్టుబడి ఉన్నా

ఐఏఎస్ కొడుకు, కూలీ బిడ్డ సమానమా?

ఎస్సీల్లో ఉపవర్గీకరణ బాధ్యతను

రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాం

ప్రాథమిక హక్కుల రక్షణలో కోర్టులదే కీలక పాత్ర

న్యాయం చివరి పౌరుడి వరకు చేరాలి

ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు



అమరావతి/గుంటూరు, ,**నవంబర్ 16ప్రజావినికిడి,** షెడ్యూల్డ్ కులాల్లోని కొందరికి ఇప్పటికీ రిజర్వేషన్ ప్రయోజనాలు దక్కని పరిస్థితులు ఉన్నాయని, అలాంటివారికి ప్రయోజనం చేకూర్చేందుకు వీలుగా ఉపవర్గీకరణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగిస్తూ తీర్పు ఇచ్చామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ గుర్తుచేశారు. అందులో ఎస్సీలకూ క్రీమీలేయర్ వర్తింపజేయాలని చెప్పిన తనను తీవ్రంగా విమర్శించారని.. అయినప్పటికీ ఆ తీర్పును ఇప్పటికీ సమర్థించుకుంటున్నానని స్పష్టం చేశారు. హైదరాబాద్, బెంగళూరు వంటి పెద్ద నగరాల్లో విద్యను అభ్యసించే ఐఏఎస్ కుమారుడు, గ్రామంలో ఉండే పేద వ్యవసాయ కూలీ బిడ్డ ఇద్దరూ ఎస్సీ కులాలకు చెందినవారే అయినప్పటికీ.. ఇద్దరినీ సమానంగా చూడలేమన్నారు. అలా చూడడం సమాన అవకాశాలు నిరాకరించడమేనని సీజేఐ తేల్చి చెప్పారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆదివారం ఏపీలోని మంగళగిరిలో సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి సీజేఐ ముఖ్య అతి?థిగా హాజరయ్యారు.

# అభివృద్ధికి సహకరిస్తా

: రెండు రాష్ట్రాలు కలిసి నడవాలి -చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం

రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో ఉప రాష్ట్రపతి సీపీఆర్

తెలుగు భాష సంరక్షణకు కృషి: చంద్రబాబు






హైదరాబాద్,**నవంబర్ 16ప్రజావినికిడి,** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నెలకొన్న చిన్న చిన్న సమస్యలను ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చునని భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. కలిసి అడుగులు వేస్తే రెండు రాష్ట్రాలూ అభివృద్ధి పథంలో పయనిస్తాయన్నారు. ఇరు రాష్ట్రాల అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఆదివారం రామోజీ ఫిలింసిటీలో నిర్వహించిన రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవానికి ఉప రాష్ట్రపతి హాజరయ్యారు. దేశంలో వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచి, సమాజ హితమే లక్ష్యంగా పనిచేస్తున్న వారికి ఈ అవార్డులను రాధాకృష్ణన్ చేతులమీదుగా అందజేశార

# ఏపీ అభివృద్ధి అంతా డొల్ల.

ఏపీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై వైసీపీ అధినేత జగన్ విమర్శ

పెరుగుతున్న అప్పులు, పడిపోతున్న మూలధన వ్యయంపై ఆందోళన

రెండంకెల అభివృద్ధి అబద్ధం, పన్నుల వసూళ్లు నిరాశాజనకం అన్న జగన్

జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కేవలం 2.85 శాతం పెరిగాయని వెల్లడి

కొద్ది కాలంలోనే రూ.2.06 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ



2లో.

# 50 అంతస్తుల ఐకానిక్ భవనం..

కొత్తవలసలో థీమ్ సిటీ: మంత్రి నారాయణ

విశాఖ అభివృద్ధిపై మంత్రి నారాయణ సమీక్ష

వీఎంఆర్‌డీఏ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని సూచన

జూన్ నెలాఖరులోగా టిడ్కో ఇళ్ల పంపిణీ పూర్తి చేస్తామని వెల్లడి



విశాఖపట్నం,**నవంబర్ 16ప్రజావినికిడి,** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న మాస్టర్‌ప్లాన్ రోడ్ల పనులను ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో అభివృద్ధి పనులపై ఆయనమిగతా 2లో...

# పవన్ పేషీపై వైసీపీ తప్పుడు ప్రచారం

పవన్ పేషీలో సురేష్ అనే వ్యక్తి ఎవరూ లేరు...

వైసీపీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: జనసేన



అమరావతి ,**నవంబర్ 16ప్రజావినికిడి,** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయంపై వైసీపీ ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తోందని జనసేన పార్టీ తీవ్రంగా ఆరోపించింది. పేషీలో సురేష్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడని, అతడు అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని వైసీపీ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఈ నిరాధార ప్రచారంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు జనసేన ఒక ప్రకటనలో వెల్లడించింది.అసలు ఉప ముఖ్యమంత్రి పేషీలో సురేష్ అనే వ్యక్తి పనిచేయడం లేదని జనసేన స్పష్టం చేసింది.మిగతా 2లో...




# ఐబొమ్మ క్లోజ్

బప్పం టీవీ కూడా బంద్

తమను సవాలు చేసిన ఇమ్మడి రవితోనే ఆ వెబ్‌సైట్లు మూసివేయించిన పోలీసులు

రవి ఇంటి పేరే ఐ బొమ్మలో 'ఐ'.. రవిని కస్టడీకి కోరుతూ పోలీసుల పిటిషన్

రవి ఇలా ఎందుకు చేశాడో మాకు తెలీదు

: రవి తండ్రి అప్పారావు

హైదరాబాద్,,**నవంబర్ 16ప్రజావినికిడి,** : ఐ బొమ్మ, బప్పంటీవీల్లో పైరసీ సినిమాల ఆట ముగిసింది. 'మా దగ్గర కోట్ల మంది డేటా ఉంది. మా మీద ఫోకస్ చెయ్యకండి, మమ్మల్ని ఆపలేరు.. వెతకలేరు' అంటూ గతంలో తమకు సవాలు విసిరిన ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవితోనే పోలీసులు ఆ వెబ్‌సైట్లను మూసి వేయించారు. ఇమ్మడి రవిని శనివారం అరెస్టు చేసిన సైబర్ క్రైం పోలీసులు..మిగతా 2లో...

# పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు ..?

## - నేటి రాష్ట్ర కేబినెట్ నిర్ణయమే కీలకం




హైదరాబాద్,,**నవంబర్ 16ప్రజావినికిడి,** స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ విజయం సాధించడంతో అదే ఉత్సాహంతో స్థానిక ఎన్నికల వైపు వెళ్లడానికి ఆ పార్టీ అధిష్ఠానం పచ్చజెండా ఊపినట్లు ప్రచారం జరుగుతోంది. సోమవారం నిర్వహించనున్న కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు అంటున్నాయి. ఇప్పటి వరకు నెలకొన్న సందిగ్ధతకు ఇకనైనా తెరపడుతుందా..? లేక అలాగే కొనసాగుతుందా...? అనేది కేబినెట్ సమావేశంలో తీసుకునే నిర్ణయంతో తేలనుంది. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధపడగా అందుకు న్యాయపరమైన చిక్కులు తలెత్తిన విషయం తెలిసిందే. దీంతో ఈ ప్రక్రియకు ముందడుగు పడలేదు. మిగతా 2లో...

# బిసిలను మోసం చేస్తే రాష్ట్రం అగ్నిగుండమే

రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్లొద్దు

తక్షణమే ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్ళాలి

బిసి రిజర్వేషన్లు పార్టీ పరంగా ఒప్పుకోం..

డిసెంబర్ మొదటి వారంలో పార్లమెంట్ ముట్టడి

రన్ ఫర్ సోషల్ జస్టిస్ ర్యాలీలో బిసి నేతల వెల్లడి



2లో.

# రాజ్యాంగ సవరణ అవసరమే

(మొదటి పేజి తరువాయి)

ఆయన, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్‌సింగ్ ఠాకూర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, అడ్వకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ 'ఇండియా అండ్ ద లివింగ్ ఇండియన్ కాన్‌స్టిట్యూషన్ ఎట్ 75 ఇయర్స్' అనే అంశంపై ప్రసంగించారు. ఈ దేశంలోని చివరి పౌరుడి వరకు న్యాయం అందాలని.. ఇది న్యాయవ్యవస్థ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రాథమిక హక్కుల పరిరక్షణలో కోర్టుల పాత్ర కీలకమని.. హక్కుల ఉల్లంఘన జరిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. మహారాష్ట్రలోని మారుమూల ప్రాంతమైన అమరావతి నుంచి వచ్చి.. న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానాన్ని చేపట్టానంటే.. అందుకు భారత రాజ్యాంగమే కారణమని చెప్పారు.

**రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే..**

'రాజ్యాంగం కల్పించిన హక్కుల కారణంగానే ఎస్సీ సామాజికవర్గానికి చెందిన కేఆర్ నారాయణన్, రామ్‌నాథ్ కోవింద్ రాష్ట్రపతిగా చేశారు. మొదటిసారి మహిళా రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము ఉన్నారు. ఆమె కేవలం మహిళ మాత్రమే కాదు. గిరిజన సమాజానికి కూడా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాజ్యాంగం వల్లే ఒక చాయ్‌వాలా దేశానికి ప్రధానమంత్రి కాగలిగాడు. మీ సొంత రాష్ట్రం నుంచి ఎస్సీ వర్గానికి చెందిన బాలయోగి లోక్‌సభ స్పీకర్ అయ్యారు. అలానే మహిళా స్పీకర్‌గా మీరాకుమారి బాధ్యతలు నిర్వహించారు. రాజ్యాంగం వల్లే ఎస్సీ వర్గాలకు చెందిన వివిధ రాష్ట్రాల్లో సీఎసలు, డీజీపీలు అయ్యారు' అని సీజేఐ స్పష్టం చేశారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే నాలుగు స్తంభాలు మన రాజ్యాంగానికి మూలాధారాలని తెలిపారు. 75 ఏళ్లుగా శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు.. సామాజిక, ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకు పనిచేస్తున్నాయన్నారు. 'రాజ్యాంగం స్థిరమైన పత్రంగా ఉండకూడదని, వికాసం చెందుతూ సజీవపత్రంగా ఉండాలని అంబేద్కర్ భావించారు. సామాజిక, ఆర్థిక సవాళ్లకు సమాధానం ఇవ్వడాన్ని అవసరమైనప్పుడు రాజ్యాంగాన్ని సవరించేందుకు వీలు కల్పించారు. 1951లో మొదటిసారి రాజ్యాంగానికి పార్లమెంటు సవరణ చేసింది. సుప్రీంకోర్టు సైతం రాజ్యాంగ సవరణ చేసే అధికారం పార్లమెంటుకే ఉందని చెప్పింది. సామాజిక, ఆర్థిక సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో పార్లమెంటు రాజ్యాంగ సవరణలు చేస్తూనే వస్తోంది' అని జస్టిస్ గవాయ్ వివరించారు.

**రెండు అమరావతులు.. యాదృచ్ఛికం**

'అమరావతిలోని ఒక చిన్న మురికివాడలోని మున్సిపల్ పాఠశాల నుంచి వచ్చిన నేను న్యాయవ్యవస్థలో అత్యున్నత పదవిని చేరుకోగలిగాను. భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత నేను హాజరైన మొదటి కార్యక్రమం నా స్వస్థలమైన మహారాష్ట్రలోని అమరావతి. ఆ కార్యక్రమానికి.. సీజేఐగా విధులు నిర్వహించి రిటైరైన జస్టిస్ ఎన్‌వీ రమణ వచ్చి ఆశీస్సులు అందజేశారు. మరో రెండ్రోజుల్లో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా పదవీ



విరమణ చేయబోతున్నాను. ఇది నేను హాజరవుతున్న చివరి కార్యక్రమం. అదీ ఇక్కడి అమరావతిలో జరగడం యాదృచ్ఛికం. ఇలా నా ప్రయాణం అమరావతిలో ప్రారంభమై, అమరావతిలోనే ముగుస్తోంది. రెండు అమరావతులకు గొప్ప చారిత్రక ప్రాముఖ్యం ఉంది. మహారాష్ట్రలోని అమరావతిని ఇంద్రపురిగా భావిస్తారు. ఇక్కడి అమరావతిని కూడా ఇంద్రుడి రాజధానిగా భావిస్తుండడం విశేషం' అని జస్టిస్ గవాయ్ తెలిపారు.

**ప్రాథమిక హక్కులకు భంగం ఏర్పడితే..**

'రాజ్యాంగ సభ ఏర్పడిన తర్వాత రాజ్యాంగ లక్ష్యాలకు సంబంధించి 1946 డిసెంబరు 9న జవహర్‌లాల్ నెహ్రూ తీర్మానం ప్రవేశపెట్టగా.. అందులో లోపాలు ఉన్నాయని అంబేద్కర్ ఎత్తిచూపారు. పౌరుల హక్కుల గురించి మాత్రమే ప్రస్తావించి, పరిష్కారాలు చూపనప్పుడు హక్కుల కల్పనకు అర్థం ఉండదన్నారు. పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు సుప్రీంకోర్టు తలుపు తట్టేందుకు వీలుగా రాజ్యాంగంలో 32వ అధికరణను చేర్చారు' అని జస్టిస్ గవాయ్ చెప్పారు.

# పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు ..?

(మొదటి పేజి తరువాయి)

కోర్టు నిర్ణయానికి అనుగుణంగానే ఎన్నికలకు వెళ్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర మంత్రివర్గం తీసుకునే నిర్ణయంపై ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

జిల్లా పరిషత్‌లు, మండల పరిషత్‌లు, పంచాయతీలు, మున్సిపాలిటీలకు పాలక వర్గాలు లేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధుల విడుదల నిలిచిపోయింది. దీంతో ఎన్నికలు త్వరగా నిర్వహించాలనే అభిప్రాయం అంతటా వినిపిస్తోంది. గ్రామ పంచాయతీల పాలకవర్గాల గడువు ముగిసి దాదాపుగా ఏడాదిన్నర అయింది. మండల పరిషత్, జిల్లా పరిషత్ వర్గాలు, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపల్ పాలకవర్గాల గడువు ముగిసి సుమారు ఏడాది దాటింది. ప్రస్తుతం వీటన్నింటిలో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధుల విడుదల పూర్తిగా నిలిచిపోయింది. దీంతో స్థానిక వనరులపై ఆధారపడాల్సి వస్తోంది. సరిపడా నిధులు లేక అభివృద్ధిపై ప్రభావం చూపుతోంది. కొన్ని పంచాయతీల్లో ట్రాక్టర్ డీజీల్, వాహనాల కిస్తీలు, విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. పారిశుధ్యం, తాగునీటి పనులకు పంచాయతీ సెక్రెటరీలు అప్పులు చేయాల్సి వస్తోంది. దీంతో స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ ప్రజల్లో బలంగా ఉంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఫలితాలు కాంగ్రెస్‌లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ నేపథ్యంలో ఈనెల 17వ తేదీన కేబినెట్ సమావేశం జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇందులో బీసీ రిజర్వేషన్ల అమలు, ఎన్నికల నిర్వహణకు తీసుకునే నిర్ణయాలను నివేదిక రూపంలో హైకోర్టుకు అందించే అవకాశాలున్నట్లు కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు వెళ్తారా..? లేదా 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత లభించాకే ఎన్నికలు నిర్వహించేలా నిర్ణయం తీసుకుంటారా..? అనే సందిగ్ధతకు తెరపడే అవకాశం ఉంది. కాగా ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి కసరత్తు చేసింది. ఈసారి ప్రభుత్వం ఎన్నికలపై స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటిస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. డిసెంబరు రెండో వారంలో లేదంటే జనవరి మొదటి వారంలో పరిషత్ లేదా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నగారా మోగనున్నట్లు తెలుస్తోంది. 50 శాతం రిజర్వేషన్లు దాటకుండానే కోర్టు నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లే అవకాశాలున్నట్లు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు.

# ఏపీ అభివృద్ధి అంతా డొల్ల.

**ఏపీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై వైసీపీ అధినేత జగన్ విమర్శ**

అమరావతి ,**నవంబర్ 16ప్రజావినికిడి,**

వైసీపీ అధినేత జగన్... సీఎం చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ పూర్తిగా విఫలమైందని, ఆదాయం పడిపోతూ అప్పులు భారీగా పెరుగుతున్నాయని ఆరోపించారు. కాగ్ విడుదల చేసిన తాజా గణాంకాలను ఉటంకిస్తూ ఆయన ట్వీట్ చేశారు.

"2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగానికి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో చాలా నిరుత్సాహకరమైన వృద్ధిని వెల్లడిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు వేగంగా పెరుగుతాయని టీడీపీ, జనసేన ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు ఇది పూర్తి విరుద్ధంగా ఉంది. టీడీపీ కూటమి ప్రభుత్వ ఆర్థిక పనితీరును ఒక్కసారి పరిశీలిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో, రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో గతేడాదితో పోలిస్తే కేవలం 7.03 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు వినియోగానికి అద్దం పడతాయి. ఈ రెండింటి ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే కేవలం 2.85 శాతం మాత్రమే పెరిగింది.గత రెండేళ్ల (2023-24 నుంచి 2025-26) మొదటి అర్ధభాగంలో రాష్ట్ర సొంత పన్ను రాబడి వార్షిక వృద్ధి రేటు (%జూ+=%) కేవలం 2.75 శాతంగా ఉంది. ఇది మరింత ఆందోళన కలిగించే విషయం. అయినా, రాష్ట్రం అద్భుతమైన ఆర్థిక వృద్ధిని సాధిస్తోందని చంద్రబాబు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. 2024-25లో 12.02 శాతం, 2025-26లో 17.1 శాతం జీఎస్‌డీపీ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని వారు చెబుతున్నారు. ఈ స్థాయిలో వృద్ధి ఉంటే పన్నుల రాబడి కూడా 12 శాతం నుంచి 15 శాతం వరకు పెరగాలి. కానీ వాస్తవ వృద్ధి కేవలం 2.75 శాతం మాత్రమే. మరోవైపు, మూలధన వ్యయం గత రెండేళ్లలో మైనస్ 16 శాతం వార్షిక వృద్ధి రేటుతో క్షీణించడం మరింత బాధాకరం.

2019-24 మధ్య ఐదేళ్లలో రాష్ట్ర సొంత పన్ను రాబడి ఏటా సగటున 9.87 శాతం పెరిగింది. జీఎస్‌డీపీ వృద్ధి 10.23 శాతంగా నమోదైంది. ఆ గణాంకాలకు, ఇప్పటి వృద్ధికి పొంతన లేదు. మరి ఇంత తక్కువ రాబడి వృద్ధితో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు ఎలా చెప్పగలరు?

ఈ ప్రభుత్వ హయాంలో వేగంగా దూసుకుపోతున్నది ఒక్క అప్పుల విషయంలోనే. ఇప్పటివరకు టీడీపీ కూటమి ప్రభుత్వం రూ. 2,06,959 కోట్లను అప్పుగా తీసుకుంది లేదా ఒప్పందాలు చేసుకుంది. ఇది గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పులో 62 శాతం అని గణాంకాలు చెబుతున్నాయి" అని జగన్ తన ట్వీట్ లో వివరించారు.

# అభివృద్ధికి సహకరిస్తా

(మొదటి పేజి తరువాయి)

ం. అవార్డు గ్రహీతలకు మొమెంటో, ప్రశంసా పత్రంతోపాటు ఒక్కొక్కరికి రూ.10 లక్షల నగదును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. తెలుగు భాషను కాపాడుకోవడానికి రామోజీరావు స్ఫూర్తితో పనిచేస్తామని అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ జీవోలు, ఇతర ఉత్తర్వులను ఇకపై తెలుగులోనే ఇస్తామని ప్రకటించారు.

ఎక్సలెన్స్ అవార్డు గ్రహీతల్లో.. చెరువులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టి జలసంరక్షణతో 18 లక్షల మంది గ్రామీణ ప్రజల జీవితాలను మార్చిన అమ్లా అశోక్ రుయాకు గ్రామీణాభివృద్ధి విభాగంలో అవార్డు దక్కింది. వైకల్యాన్ని అధిగమించి పారిశ్రామికవేత్తగా రాణిస్తున్న శ్రీకాంత్ బొల్లాకు యూత్ ఐకాన్‌గా, ప్రపంచంలోనే ఎత్తైన కశ్మీర్‌లోని చినాబ్ వంతెనను డిజైన్ చేసిన బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ మాధవీలతకు సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో పురస్కారాలు అందజేశారు. కాగా, మురికివాడల్లో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి.. వారి జీవితాల్లో మార్పు తెచ్చిన ఆకాశ్ టాండన్‌కు మానవతా సేవల విభాగంలో, కళలు-సంస్కృతి విభాగంలో సత్తుపతి ప్రసన్నకు, జర్నలిజంలో కృషికిగాను జైదీప్ హర్దేకర్‌కు, మహిళా సాధికారత కోసం పాటుపడిన పల్లబీ ఘోష్‌కు అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్ తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు, రేవంత్ కలిసిన వేళ..



ఏపీ సీఎం చంద్రబాబు,తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి చాలా రోజుల తర్వాత ఒకేచోట కనిపించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఆదివారం రాత్రి జరిగిన రామోజీ ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆసక్తికరమైన సన్నివేశం చోటు చేసుకుంది. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్రెడ్డి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. అవార్డుల ప్రదానోత్సవానికి ముందు ఈ ఇద్దరు ముఖ్యమంత్రులు పక్కపక్కనే కూర్చుని సరదాగా నవ్వుతూ మాట్లాడుకున్నారు. చంద్రబాబు ఏదో విషయం చెబుతుంటే రేవంత్రెడ్డి ఆ అంశానికి సంబంధించి బదులిచ్చి ఇరువురు నవ్వుకోవడం కనిపించింది. ఈ ఇద్దరు ముఖ్యమంత్రుల నవ్వుల్-పువ్వుల్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. నెటిజన్లు దీనిపై సానుకూలంగా స్పందిస్తున్నారు.

# ఐబొమ్మ క్లోజ్

(మొదటి పేజి తరువాయి)

అతడి వద్ద నుంచి వెబ్ లాగిన్‌లు, సర్వర్ వివరాలు తీసుకొని అతనితోనే ఆయా సైట్లను మూసివేయించారు. పోలీసులు సాధించిన ఈ విజయంపై సినీ పరిశ్రమ నుంచిప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్టు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు ఇమ్మడి రవిని శనివారం అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా కోర్టు అతడికి రిమాండ్ విధించింది. అయితే, కేసు దర్యాప్తులో భాగంగా రవిని మరింత లోతుగా విచారించేందుకు ఏడు రోజుల కస్టడీకి కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. రవిని అదుపులోకి తీసుకొని లోతుగా విచారిస్తే..ఈ పైరసీ వ్యవహారం వెనక ఇంకెవరు ఉన్నారో తెలుస్తుందని పోలీసులు భావిస్తున్నారు. కాగా, రవిపై నమోదైన తీవ్ర నేరం దృష్ట్యా అతనికి ఇప్పట్లో బెయిల్ వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది.

# 50 అంతస్తుల ఐకానిక్ భవనం..

(మొదటి పేజి తరువాయి)

అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.విశాఖ నగరాభివృద్ధిలో భాగంగా వీఎంఆర్‌డీఏ చేపట్టిన 8 ఎంఐజీ ప్రాజెక్టులతో పాటు రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. నగరానికి ఐకాన్‌గా నిలిచేలా కైలాసగిరిపై 50 అంతస్తుల ఐకానిక్ భవనం నిర్మించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, కొత్తవలస వద్ద 120 ఎకరాల విస్తీర్ణంలో ఒక థీమ్ బేస్డ్ సిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి, జూన్ నెలాఖరు నాటికి లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. విశాఖ మాస్టర్‌ప్లాన్ డిజైన్‌ను కూడా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని ఆయన వివరించారు. నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# పవన్ పేషీపై వైసీపీ తప్పుడు ప్రచారం

(మొదటి పేజి తరువాయి)

గతంలోనూ అనేక నిరాధార ఆరోపణలు చేసిన వైసీపీ, ఇప్పుడు ఏకంగా ఉప ముఖ్యమంత్రి కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని మండిపడింది. పవన్ కల్యాణ్ నిబద్ధత, పారదర్శకతపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తించేందుకే ఈ అసత్య ప్రచారానికి పాల్పడుతున్నారని ఆరోపించింది.ఈ తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ పేర్కొంది. నిరాధార ఆరోపణలు చేసిన వారిపై, అలాగే నిజానిజాలు నిర్ధారించుకోకుండా వార్తలను ప్రచురించిన వారిపై కూడా కేసులు నమోదు చేసేందుకు తమ పార్టీ న్యాయ విభాగం సిద్ధంగా ఉందని ఆ ప్రకటనలో హెచ్చరించింది.

# బిసిలను మోసం చేస్తే రాష్ట్రం అగ్నిగుండమే

**రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్లొద్దు**

**తక్షణమే ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్ళాలి**

**బిసి రిజర్వేషన్లు పార్టీ పరంగా ఒప్పుకోం..**

**డిసెంబర్ మొదటి వారంలో పార్లమెంట్ ముట్టడి**

**రన్ ఫర్ సోషల్ జస్టిస్ ర్యాలీలో బిసి నేతల వెల్లడి**

హైదరాబాద్,,**నవంబర్ 16ప్రజావినికిడి,**

: బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్ళాలని బిసి నేతలు డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెంచకుండా తొందరపడి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే బిసిల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. రిజర్వేషన్ల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని, ఇందుకు సంబంధించి కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని బిసి జెఎసి వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి జెఎసి ఇచ్చిన అష్టంగా ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రన్ ఫర్ సోషల్ జస్టిస్ పేరుతో బిసిలు పెద్ద ఎత్తున రన్ నిర్వహించారు. హైదరాబాద్‌లో బషీర్బాగ్ కూడలి లో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన రన్ లో వందలాది మంది బిసి ఉద్యమకారులు పాల్గొన్నారు. బిసి రిజర్వేషన్ రక్షించాలని, రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలని, బిసి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలకు పోవాని ఉద్యమకారుల నినాదాలతో రన్ ఫర్ సోషల్ జస్టిస్ ర్యాలీ మారుమోగింది. ఈ రన్‌లో మాజీ ఎంపి వి హనుమంతరావు, మాజి మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, బిసి జెఎసి వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, చీప్ కో ఆర్డినేటర్ గజ్జ కృష్ణ, కో



ఆర్డినేటర్ కులకచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్ చారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి ఒక రాజకీయ కార్యచరణ తీసుకుని వచ్చే పార్లమెంటు సమావేశాల దృష్టా రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలని డిమాండ్ చేశారు. ఇండియా కూటమి ద్వారా పార్లమెంటును స్తంభింప చేయాలని కోరారు. అఖిలపక్షంతో సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానితో కలిసి ఒత్తిడి పెంచాలన్నారు. ఇవేమి చేయకుండా స్థానిక ఎన్నికలకు వెళతామంటే బిసిలను నమ్మించి మోసం చేయడమే అవుతుందన్నారు. బిసి రిజర్వేషన్లపై బిజెపి ద్వంద వైఖరి విడనాడి వచ్చే పార్లమెంటు సమావేశాల్లో బిసి రిజర్వేషన్ల చట్టాన్ని తేవాలని లేని పక్షంలో వేలాది మందితో పార్లమెంటు ముట్టడిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం17 నవంబర్ 2025

## రాజీవ్ ఆరోగ్యశ్రీ సీఈఓకు ప్రత్యేక ధన్యవాదాలు



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**
రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 18 ఏండ్ల నుండి పనిచేస్తున్న ఆరోగ్యమిత్రాలకు ప్రభుత్వ సాధారణ సెలవులతో పాటు 8 గంటల పని విధానం అమలుకు సంబంధించిన సర్క్యులర్ జారీ చేసినందుకు ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.ఉదయ్ కుమార్ (ఐఏఎస్)కు తెలంగాణ ఆరోగ్య మిత్రాల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలను ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య తెలిపారు. ప్రభుత్వం గతంలో తమకిచ్చిన మిగతా హామీలను అతి త్వరలోనే పూర్తి చేయాలని సీఈఓ కు విన్నవించారు.

## మహిళా సమాఖ్య మండల సమావేశం కార్యక్రమాలు..




**ప్రజావినికిడి,(శేర్లింగంపల్లి):**
16,11,25,రోజు శేర్లింగంపల్లి మహిళా సమాఖ్య మండల సమావేశం లో ప్రసంగిస్తున్న ఎన్ఎఫ్ ఐ డబ్ల్యూ,జాతీయ నాయకురాలు విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. సమావేశానికి శేర్లింగంపల్లి మండల కార్యదర్శి వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి వారు మాట్లాడుతూ, మహిళలు మహిళా సంఘంలో గత సంవత్సరాలనుండి, పనిచేస్తున్నారని సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నారని శేర్లింగంపల్లి గత వైభవం రావాలని చెప్పడం జరిగింది. అట్లాగే జోష్ణ రాఘవాచారి సతీమణి వారు మాట్లాడుతూ,విద్య మహిళలకు అవసరం విద్యతోపాటు రాజకీయంగా మహిళలు ఎదగాలని ఇండ్లలో ఆడపిల్లలు మగ పిల్లలు తేడా లేకుండా సమానంగా పెంచాలని ఆడు పిల్లలకు ధైర్యాన్ని,ఇవ్వాలని ప్రస్తుతం ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని తనకు తాను రక్షించుకునే విధంగా అమ్మాయిలు బలపడాలని వారికి కాలేజీలలో పాఠశాలలో సొంతంగా ధైర్యంగా ఏదైనా సమస్య వస్తే ఎదుర్కునేలాగా తయారు చేయాలని చెప్పడం జరిగింది.ఈ మండల సమావేశంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి పై మీద వారు మాట్లాడుతూ, సంఘాన్ని బలోపేతం చేయాలని మా వంతు సహకారం ఉంటుందని సభ్యత్వాన్ని పెంచుకోవాలని భవిష్యత్తులో శేర్లింగంపల్లి మండలం, అనేక కార్యక్రమాలు చేయాలని అదేవిధంగా డిసెంబర్ 26 జరగబోయే ముగింపు బహిరంగ సభ విజయవంతం చేయాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు నరసమ్మ,చిట్టి,సురేఖ, సాలమ్మ,తిరుపతమ్మ, సంధ్యతదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లికి చేరుకున్న ఎర్ర రాజశేఖర్ శవం

### గ్రామంలో భారీ బందోబస్తు

### అంత్యక్రియలు చేయమని చెబుతున్న మృతుని కుటుంబం

### కుటుంబ సభ్యులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన తహసిల్దార్ నాగయ్య





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గ పరిధిలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ హత్య సందర్భంగా గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. కాసేపటి క్రితం రాజశేఖర్ శవాన్ని ఎల్లంపల్లి గ్రామానికి పోలీసులు తరలించారు.అయితే అంత్యక్రియలు రాత్రికి నిర్వహించాలని స్థానిక ఎమ్మార్వో నాగయ్య కుటుంబ సభ్యులను కోరగా వారు నిరాకరించారు.ఇంకా బంధువులు ఎవరు రాలేదని రేపు ఉదయం అంతక్రియలు నిర్వహిస్తామని చెప్పారు.ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం అదేవిధంగా ఇతర బెనిఫిట్స్ అందుతాయని ఇందులో ఎలాంటి సందేహం పెట్టుకోవద్దని ఎమ్మార్వో నాగయ్య కుటుంబ సభ్యులను కోరారు.అయినప్పటికీ శవాన్ని అంతక్రియలు నిర్వహించకుండా గ్రామంలోనే ఉంచారు. ప్రస్తుతం పోలీసు అధికారులు రెవిన్యూ శాఖ అధికారులు తదితర శాఖల అధికారులు గ్రామాల్లోనే తీష్ట వేశారు.ప్రస్తుతం గ్రామంలో పరిస్థితిలో గంభీరంగా మారాయి. నిందితులను కఠినంగా శిక్షించాలి అంటూ గ్రామస్తులు ఆరోపించారు.

# రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు కేసులు..

### - 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క తప్పు చేయలేదు, చేయనుకూడా - బీజేపీ నేత కోలన్ శంకర్ రెడ్డి.




**ప్రజావినికిడి, (మహేశ్వరం):నవంబర్ 16,**
రాజకీయంగా తనను ఎదుర్కోలేక కొందరు నాపై కక్షకట్టి తప్పుడు కేసులు పెట్టి,నా పేరు ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,బాలాపూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం బాలాపూర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ,అధికార పార్టీకి చెందిన కొందరు తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, అందుకు నిదర్శనం ఎలాంటి తప్పు లేకున్నా తనపై తప్పుడు కేసు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు.కొందరు కావాలని పోలీసులతో చేతులు కలిపి తప్పుడు కేసులు పెట్టారని,తప్పుడు కేసులు పెట్టిన పోలీసు అధికారులపై, అందుకు సహకరించిన వారితో పాటు నాపై వ్యక్తిగతంగా లేని పోనీ ఆరోపణలు చేసిన వారిని వదిలేది లేదన్నారు.అవసరం అనుకుంటే పరునష్టం దావా కూడా వేయనున్నట్లు చెప్పారు.శ్రీరామ్ నగర్ ప్లాట్ విషయంలో జరిగిన వ్యహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కేవలం నేను ఇచ్చిన డబ్బులను మాత్రమే తిరిగి తీసుకోవడం జరిగిందన్నారు.కానీ ఇవేమీ పట్టని నార్సింగ్ పోలీస్ లు తప్పుడు కేసు పెట్టారన్నారు. తప్పుడు కేసు పెట్టిన పోలీసు అధికారులపై కూడా చట్టపరంగా ముందుకు వెళ్లనున్నట్లు చెప్పారు. చేయని నేరానికి కావాలని తనపై తప్పుడు కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.తనపై పెట్టిన అక్రమ కేసుపై డిజిపితో పాటు సిపికి ఫిర్యాదు చేయనున్నట్లు శంకర్ రెడ్డి తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు సమగ్ర విచారణ చేసి, నిజానిజాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడు చిన్న తప్పు కూడా చేయని,నన్ను కొందరు వ్యక్తిగతంగా కీచపరిచే విధంగా మాట్లాడడం జరిగిందని,అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రవి కుమార్, సుధాకర్, భూషణం,పాపయ్య, శ్రీనివాస్,ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణరావు,నరసింహ జోరల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బ్రాహ్మణులు పోటీ చేస్తారు

### రాష్ట్ర అధ్యక్షురాలు యమున పాఠక్




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
రాబోయే స్థానిక ఎన్నికల్లో బ్రాహ్మణులు కూడా పోటీ చేస్తారని బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షురాలు యమున పాఠక్ అన్నారు.హైదరాబాద్ లో బ్రాహ్మణ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్-బ్రాహ్మణ వెల్ఫేర్ ట్రస్ట్ సంయక్త ఆధ్వర్యంలో రాజకీయ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు సర్పంచులు, ఎంపీటీసీలు,జడ్పిటిసిలు,మున్సిపాలిటీల్లో పోటీ చేసే బ్రాహ్మణ అభ్యర్థులు,వివిధ రాజకీయ శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షురాలు యమున పాఠక్ మాట్లాడుతూ దేశ హితవును కోరే బ్రాహ్మనులను కొందరు తప్పుడు మాటలతో ప్రచారం చేయడం సరికాదన్నారు.నాటి బ్రిటిష్ కాలం నుండి నేటి వరకు ప్రజల సంరక్షణ కొరకు పాటుపడుతున్నామని కొనియాడారు.అందిరి కులాలతో పాటు బ్రాహ్మణ వర్గం వారు కూడా స్థానిక ఎన్నికలలో పోటీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు తమకు చేయూతనిచ్చి ఆదరించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలలో తెలంగాణ రాష్ట్రమంతా రానున్న రోజుల్లో ఒక ప్రణాళిక రూపొందించి క్షేత్రస్థాయిలో బ్రాహ్మణ నాయకత్వాన్ని బలపరిచే విధంగా రాజకీయ సమావేశాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. బొప్పా (బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్) పొలిటికల్ కన్వీనర్ నడింపల్లి యమునా పాఠక్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణి దేవి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్,కాంగ్రెస్ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోటా నిలిమా,బొప్పా అధ్యక్షులు బిఆర్ వి.సుశీల్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ నీలకంఠం,ప్రధాన కార్యదర్శి డా: వింజమూరి సుధాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీరంగం సత్యం,భారతీయ జనతా పార్టీ చీఫ్ స్పోక్స్పర్సన్ ఎన్వి సుభాష్, బిజెపి స్పోక్స్ పర్సన్ అమర్నాథ్ సారంగుల,బీఆర్ఎస్ ఎక్స్ కార్పొరేటర్ నరేందర్,బాలానగర్ చారి,కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా సెక్రటరీ కందల రామకృష్ణ,ప్రముఖ సంఘ సేవకులు బసవరాజు శ్రీనివాస్, ఏబీ చీఫ్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ రవికుమార్, అనురాధ,సునీత తివారి,జానకిరామ్ స్వయంబట్ల,సుధాకర్ శర్మ,వినోద్ కుమార్, వేదాంతం పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అంబర్పేట బొడ్రాయి(నాభిశిల) ప్రథమ వార్షికోత్సవ వేడుకలు





**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**
అంబర్పేట బొడ్రాయి (నాభిశిల) ప్రథమ వార్షికోత్సవం అంబర్పేట దేవస్థాన సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జలాభిషేకం చేశారు.అనంతరం బైండ్ల వారి పూజల అనంతరం బొడ్రాయికి ప్రత్యేక అలంకరణ చేశారు.భక్తులు బొడ్రాయికి ఒడిబియ్యం బోనాలను సమర్పించారు. బొడ్రాయి పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, స్థానిక శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ, తెలంగాణలో అత్యంత ప్రాచీనమైన సంప్రదాయాల్లో బొడ్రాయి పండుగను గ్రామాల్లో సంఘటితంగా జరుపుకునే ఆచారం ప్రజలలో నేటికీ ఉందని అన్నారు.అనంతరం ఆలేరు వెంకటేష్ మాట్లాడుతూ, బొడ్రాయి సంప్రదాయం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందని, గ్రామ దేవత ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారు కే. దుర్గాప్రసాద్ రెడ్డి.వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్ గౌడ్, కార్పొరేటర్లు బి. పద్మ వెంకటరెడ్డి, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు కే. పద్మావతి డిపి రెడ్డి, పుల్ల నారాయ స్వామి, బి.వెంకటరెడ్డి, అంబర్పేట్ దేవస్థాన సేవా సమితి అధ్యక్షులు వై.శంకర్ గౌడ్,ఉపాధ్యక్షులు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్,ట్రెజరర్ గడ్డం శ్రీధర్ గౌడ్,కార్య నిర్వహణ కార్యదర్శి దోమకొండ కిషోర్, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ పంజాల గిరిధర్ గౌడ్, అంబర్పేట బొడ్రాయి కమిటీ కన్వీనర్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్,అంబర్పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు శంభుల శ్రీకాంత్ గౌడ్, తొలుపునూరి కృష్ణ గౌడ్,బిందె శశికాంత్ గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్, పంజాల మహేందర్ గౌడ్,దడిగే జగన్ యాదవ్,గడ్డం సునీల్ గౌడ్,సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుజర్లపల్లి లో ట్రై సైకిల్ పంపిణి

**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్ 17,**
ఏడ్చేర్లపల్లి కొత్తూరు ఎస్సి కాలనీలో మంత్రివర్యులు మహిల అభివృద్ధి,శిశు సంక్షేమ పంచాయతీ రాజ్ మంత్రివర్యులు సీతక్క ప్రోత్సాహంతో “ఆలిమ్కో” సంస్థ పంపిణి చేసిన ట్రై సైకిల్%ఒ% వీల్ చైర్స్ ని అర్హులైన దివ్యాంగులకు వాజేడు పి ఎచ్ సి మెడికల్ ఆఫీసర్,కొమరం మహిందర్, ఏడుజర్లపల్లి మాజీ సర్పంచ్ వాసం మల్లీశ్వరి చేతుల మీదుగా అందచేయడం జరిగింది,గ్రామంలోకర్నె అఖిల్,మంచిర్ల రాకేష్,నక్క మేవాలాల్,కు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి,సీతక్క కు సంస్థ ప్రతినిధులకు గ్రామస్తులు కృతజ్ఞతలు



తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఆశ కార్యకర్త,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కార్తిక కోటి దీపోత్సవం

## హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని హాజీ పల్లి రోడ్డులో గల ఆకుల మణయ్య గ్రౌండ్ లో కార్తీక కోటి దీపోత్సవాన్ని చత్రపతి శివాజీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించన్నకార్తిక కోటి దీపోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. అంతకుముందు శివ లింగానికి అభికేషము నిర్వహించారు. శివ పార్వత కళ్యాణ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించిన సింగారం శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,భక్తి, ఐకమత్యం,ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే కోటి దీపోత్సవం ప్రతి సంవత్సరం



లక్షలాది మంది భక్తులను, పుణ్యక్షేత్రాలను, సాంస్కృతిక విలువలను ఒకే వేదికపైకి తీసుకువస్తోన సంస్కృతిక శాఖను అభినందించారు. ఈ వేడుకలో కోటి దీపాలు వెలిగించడం ద్వారా చీకట్లపై వెలుగు, అజ్ఞానంపై జ్ఞానం, ద్వేషంపై ప్రేమ విజయం సాధించిన సాంప్రదాయాన్ని మనం జరుపుకుంటున్నాం అని అన్నారు. కోటి దీపాలు వెలిగించేందుకు షాద్ నగర్ పట్టణ నలుమూలల నుంచి భక్తులు మహిళా మణులు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని ఆ శివ కేశవులకు పవిత్ర మాసమైన కార్తీకమాసంలో కోటి దీపాలు వెలిగించే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేశంపెట మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి,షాద్ నగర్ మున్సిపల్ మాజీచైర్మన్ అగ్గనూర్ విశ్వం,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి,సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం,చెంది తిరుపతి రెడ్డి,7వార్డు ఇంఛార్జి మాధువలు యాదవ్,కె కృష్ణ,శ్రీను నాయక్, ప్రతాప్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,చందశేఖర్ జ్ ముబారక్ అలీ ఖాన్, బాల గంగాధర్ తిలిక్,దిలీప్ జయ ప్రకాష్,మనీష్,సందీప్ గౌడ్,మురళీ,వంశీ కృష్ణ,జయ శ్రీకాంత్,సుదర్శన్,ప్రదీప్ కుమార్,శ్రీనివాస్, జాకారం చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు మోక్షం..

**త్వరలో ప్రతి లబ్ధిదారునికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తాం.. -ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ వద్ద ఉచిత మంచినీటి సరఫరా పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసిన షాదనగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఏడు వ వార్డు లో డబుల్ బెడ్ వద్ద డబుల్ బెడ్ రూమ్ తాగునీటి కొరకు మంచినీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్,ఈ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,త్వరలో ప్రతి లబ్ధిదారునికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు ఎలాంటి రాజకీయాలకు పోకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ మిషన్ భగీరథ నీళ్లతో అందరికీ మంచినీటి కొరత తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం,చెంది తిరుపతి రెడ్డి,మహ్మద్ ఇబ్రహీం,వార్డు ఇంచార్జి కొప్పునూరి ప్రవణ్,రాజేందర్ రెడ్డి,రవి కుమార్ ముదిరాజ్, మురళీమోహన్(అప్పి)మాధవలు యాదవ్,జయప్రకాష్, శంకర్,నాగమణి, బొట్టు రాజు,అర్జున్ లక్ష్మణ్,దిలీప్,అశోక్ నల్లమోని శ్రీధర్,జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ లోని చిట్టిబాబు బిర్యానీలో రుచికరమైన ఫుడ్ ఐటమ్స్ లభ్యం




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్): నవంబర్,16**ఎల్బీనగర్ లోని సూర్యోదయ కాలనీ కామినేని హాస్పిటల్ పక్కన ప్రొపరైటర్ నగేష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన చిట్టిబాబు బిర్యానీలో రుచికరమైన ఫుడ్ ఐటమ్స్ లభిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,మా వద్ద చికెన్ బగారా,ఫ్రై పీస్ జా బగారా,జాయింట్ పీస్ బగారా,ఫిష్, ఫ్రాన్స్ బగారా,వెజ్ బగారా,పన్నీర్ బగారా,గుత్తొంకాయ్ బగారా,వీకెండ్స్ లో దమ్ బిర్యాని ఎంతో రుచికరంగా అందుబాటు ధరల్లో లభిస్తాయని అన్నారు. అట్లాగే మా వద్ద టిఫిన్లు,ఇరాని చాయి, బేకరీ ఐటమ్స్, కేకులు,పకోడీలు, బాదంపాలు లభిస్తాయని అన్నారు. స్విగ్గి జొమాటోలో కూడా మా సేవలు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. ఒకసారి ఇక్కడికి విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు.మరిన్ని వివరాల కొరకు 9121840366, 8790840 366 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు.



## ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు.. నేడు సుప్రీంకోర్టులో విచారణ

హైదరాబాద్,,**నవంబర్ 16ప్రజావినికిడి,**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై దాఖలైన పిటిషన్లపై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ పూర్తి చేయడానికి అసెంబ్లీ స్పీకర్‌కు అక్టోబర్ 31 వరకు సర్వోన్నత న్యాయస్థానం గడువు విధించిన విషయం తెలిసిందే. అయితే ఆ గడువు ముగియడంతో, మరో 8 వారాల సమయం కావాలని స్పీకర్ కార్యాలయం కోర్టును అభ్యర్థించింది. అసెంబ్లీ కార్యక్రమాలు, అంతర్జాతీయ సదస్సులు, విదేశీ పర్యటనల కారణంగా స్పీకర్ బిజీగా ఉన్నారని, అందుకే విచారణ పూర్తి చేయలేకపోయారని స్పీకర్ కార్యాలయం తన అభ్యర్థనలో పేర్కొంది. అయితే, స్పీకర్ ఉద్దేశపూర్వకంగానే విచారణలో జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు ఆ 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లన్నింటినీ కలిపి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ అంజారియాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారించనుంది. ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్, కడియం శ్రీహరి వంటి వారిని స్పీకర్ ఇంతవరకు విచారించలేదన్న అంశాన్ని బీఆర్ఎస్ ప్రస్తావించే అవకాశం ఉంది. ఈ నెల 24న సీజేఐ జస్టిస్ గవాయి పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఈ కేసుపై ఆయనే తుది నిర్ణయం తీసుకుంటారా? లేక మరో ధర్మాసనానికి బదిలీ చేస్తారా? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# షాద్ నగర్ లో దళిత యువకుడి కుల దురహంకార హత్య..

**కిడ్నాప్ హత్య పెట్రోల్ పోసి నిప్పటించిన కులోన్మాదులు.. - ఎర్ర రాజశేఖర్ ను హత్య చేసిన హంతకులను కటినంగా శిక్షించాలి..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందినదళిత యువకుడు ఎర్ర చంద్ర శేఖర్ ప్రేమ వివాహం చేసుకున్నాడని అతని సోదరుడు ఎర్ర రాజశేఖర్ ను కిడ్నాప్ చేసి హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టిన వధువు తండ్రి కావలి వెంకటేష్ పాత్రధారులు సూత్రధారులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు,కుల నిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి వహీద్ రాష్ట్ర పోలీసు ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు . ఆదివారం షాద్ నగర్ నియోజక వర్గం ఎల్లంపల్లి గ్రామములో ఎర్ర రాజశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు అంతక్రియలో పాల్గొన్నారు. షాద్ నగర్ చౌరస్తాలో జరిగిన భారీ రాస్తారోకోలో కేవీపీఎస్ కేఎన్ఎస్ సామాజిక సంఘాల కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ,గత నెల రోజుల క్రిందట ఎర్ర చంద్రశేఖర్ భవాని ప్రేమించుకుని చట్టబద్ధంగా మేజర్లు కావడంతో వివాహం చేసుకున్నారని దీనిని జీర్ణించుకోలేని వధువు తండ్రి కావలి వెంకటేష్ మొయినాబాద్ పోలీసుల సహాయంతో పోలీస్ స్టేషన్లోని ఎర్ర చంద్రశేఖర్ తండ్రిపై అన్న జగన్ పై దాడి చేశాడని చెప్పారు. ఆరోజు పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని పోలీసులు సైతం






కొట్టారని అదే అలుసుగా తీసుకున్న కావలి వెంకటేష్ ఈ కులాంతర వివాహానికి ఎర్ర రాజశేఖర్ పూర్తిగా సహకరించాడనే ఉద్దేశంతో మాటుగాసి మాట్లాడుకుందాం రా అని పిలిచి నవాబుపేట ఏరియాలో విపరీతంగా కొట్టి హత్య చేసి సజీవ దహనం చేయటం మానవ మృగాలుగా క్రూర హత్యకు పాల్పడ్డారని చెప్పారు రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు 142 కు చేరుకున్నాయని పోలీసుల యొక్క నిర్లక్ష్యం పోలీసులు చట్టాన్ని ఉల్లంఘించడం వల్ల జరుగుతున్న వరుస కుల దురహంకార హత్యల్లో భాగమేనని చెప్పారు కుల దురహంకారంతో మానవ మృగాలుగా ప్రవర్తిస్తూ నవ యువకులను బలి తీసుకుంటున్నారని చెప్పారు ఇటీవల కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కోడలునీ మామ హత్య చేయటం,షాద్ నగర్ లో అన్నను హత్య చేయటం దారుణమన్నారు. ఈ కుల దురహంకార హత్యలను రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షిస్తుందన్నారు. కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయడం లేదన్నారు. ఈ హత్యలో కేవలం వధువు తండ్రి ఒక్కడే కాదని ఈ హత్య వెనుక అనేకమంది ఉన్నారని చెప్పారు ఇలాంటి కుల దురాహంకారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు ఇప్పటికైనా పోలీసులు తమ ప్రవర్తన మార్చుకొని చట్టబద్ధంగా మేజర్లైన ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు పోలీసుల రక్షణ వైఫల్యం కారణంగా జరుగుతున్న హత్యలను నివారించాలని చెప్పారు ముందర నుంచి మేజర్ అయిన ప్రతి యువతి యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకుని స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిందన్నారు దానిని ఎలా ఉల్లంఘిస్తారని చెప్పారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని డిమాండ్ చేశారు బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలన్నారు.

రాజశేఖర్ జీవిత సహచరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆమె కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

కిడ్నాప్ కేసు మాత్రమే కాకుండా హత్యానేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కుల దురహంకార హత్యలు జరిగినప్పుడు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం వల్ల ఈ హత్యలు పెట్రేగిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా సమతా పార్టీ ప్రెసిడెంట్ దానక్క సంగమేశ్వర్ కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం ప్రకాష్ కరత్ కుల నిర్మూలన సంఘం ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన ఊరి రుణం తీర్చుకుంటున్న

## అమెరికాలోని స్టేట్ యూనివర్సిటీ గవర్నర్ సన్నీ రెడ్డి





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఫరుక్ నగర్ మండలంలోని కిషన్ నగర్ గ్రామానికి తాను జన్మించిన గ్రామాభివృద్ధికైన తోడ్పాటునందిస్తూ రుణం తీర్చుకుంటున్నాడు ఓ యువకుడు.గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నాడు.గ్రామంలో భక్తిభావాన్ని పెంపొందించేందుకు ఆలయ నిర్మాణానికైన ఖర్చులో వినాయక మండపానికి, గెస్ట్ హౌస్,కాంపౌండ్ వాల్ నిర్మాణానికి విరాళాన్ని అందిస్తానని హామీ ఇచ్చాడు.మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఆ యువకుడు ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని నేడు ఉన్నత స్థాయికి చేరాడు. ప్రస్తుతం అమెరికాలోని స్టేట్ యూనివర్సిటీ గవర్నర్ గా సేవలందిస్తున్నాడు. గ్రామం నుంచి ఒక గవర్నర్ ఉండడం చాలా సంతోషమని గ్రామస్తులు అభినందిస్తున్నారు.2024 నవంబర్ లో జరిగిన ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ తరుపున బరిలో నిలిచి 2.4 (24 లక్షల ) అలాగే70,000 ఓట్ల తేడాతో గెలుపొందారు గవర్నర్ అయినప్పటికీ తన పుట్టిన ఊరినీ మర్చిపోలేదు గ్రామానికి చెందిన శివాంజనేయుల దేవస్థానం ఆవరణలో వినాయకుని మండపం కాంపౌండ్ వాల్ నిర్మించడానికి హామీ ఇచ్చి మాట ప్రకారం ఈరోజు శంకుస్థాపన చేశారు.గ్రామానికి ఎలాంటి అభివృద్ధి పనులకైన ఆయన నా సపోర్ట్ ఉంటుంది అని తెలిపారు.అదే విధంగా గ్రామ మాజీ ఎంపీటీసీ కట్ట వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బద్దుల శ్రీశైలం శాలువాతో సన్మానించి కిషన్ నగర్ గ్రామానికి చెందిన సన్నీ రెడ్డి అమెరికాలోని వెన్ స్టేట్ యూనివర్సిటీ గ్రవర్నర్ గా ఎన్నికవడం కిషన్ నగర్ గ్రామానికి తెలంగాణ రాష్ట్రానికి యావత్ భారత దేశానికి గర్వ కారణం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి, స్నేహితులు వడ్ల చెన్నయ్య చారి,కాశీనాద్, గ్రామ పెద్దలు మల్లారెడ్డి,సాదు సంజీవరెడ్డి,టీ. తిరుపతి రెడ్డి,ఎరువ వెంకట కృష్ణ రెడ్డి,వంగ లక్ష్మ రెడ్డి,ఎడమ కృష్ణ రెడ్డి,మంకల చంద్రం,వంగ కృష్ణ రెడ్డి, మిద్దెల మల్లా రెడ్డి,ఎడమ గోవర్ధన రెడ్డి,సాదు రంగ రెడ్డి, ఎరువ జనార్ధన్ రెడ్డి,వంగ సత్యనారాయణ రెడ్డి,మిద్దెల మాధవ రెడ్డి,విట్యాల నరసింహ,తేజ్య నాయక్,ఎడమ ప్రభాకర్ రెడ్డి,ఎడమ లక్ష్మ రెడ్డి,జంగం విజయ్,గ్రామ యువకులు మిద్దెల విక్రమ్ రెడ్డి,సాదు రవికాంత్ రెడ్డి,ఎడమ శ్రీపత్ రెడ్డి,కాంతల రాజు,మిద్దెల ప్రదీప్ రెడ్డి,దేశం ప్రవీణ్ రెడ్డి,దేశం ప్రశాంత్ రెడ్డి,చిలకమారి యోగి,ఎడమ కిరణ్ రెడ్డి,సాదు రేవంత్ రెడ్డిప్రసాద్ గౌడ్ మరియు మనోహర్ గౌడ్ పాల్గొనడం జరిగింది.




## శ్రీశైలం ఎలా మోక్షధామంగా మారిందో తెలుసా.?

# అరుణాసురుని సంహరించి వెలసిన భ్రమరాంబిక.!

**శ్రీశైల క్షేత్రం ,నవంబర్ 16ప్రజావినికిడి,**
పరమ పవిత్రమైన ఈ కార్తిక మాసంలో కేవలం దర్శించినంత మాత్రాన్నే మోక్షాన్ని ప్రసాదించే శ్రీశైల క్షేత్రం- మనసులో స్మరించినా చాలు దర్శనఫలం లభిస్తుందని విశ్వాసం!
ద్వాదశ జ్యోతిర్లింగాల్లో రెండో జ్యోతిర్లింగమైన 'శ్రీశైలం' భువిలో వెలసిన కైలాసంగా ఖ్యాతి పొందింది. దర్శించినంత మాత్రాన్నే మోక్ష ప్రాప్తిని కలిగించే శ్రీశైల క్షేత్రంలో పరమ శివుడు మల్లిఖార్జున స్వామిగా, పార్వతి భ్రమరాంబికగా వెలసి ఉన్నారు. కార్తీక మాసం సందర్భంగా ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండోదైన శ్రీశైల క్షేత్ర విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### శ్రీశైలం ఎక్కడుంది?
ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీశైల క్షేత్రం శివ భక్తులకు మోక్షధామం. కేవలం స్మరించినంత మాత్రాన్నే మోక్షాన్ని పొందగలిగే అద్భుత క్షేత్రం శ్రీశైలం. శ్రీశైలం క్షేత్రాన్ని ఒక్కసారి దర్శిస్తే గంగా నదిలో రెండు వేల సార్లు మునిగిన పుణ్యం, కాశీ క్షేత్రంలో లక్షలాది సంవత్సరాలు నివసిస్తే కలిగేంత పుణ్యం లభిస్తుందని శాస్త్రవచనం.

### ఆలయ స్థల పురాణం
పూర్వం అరుణాసురుడు అనే రాక్షసుడు చాలా కాలం పాటు గాయత్రీ మంత్రం జపిస్తూ బ్రహ్మ కోసం తపస్సు చేసి, రెండు కాళ్ల, నాలుగు కాళ్ల ప్రాణులచే మరణం లేకుండా వరం పొందాడు. వరం ప్రభావంతో అరుణాసురుడు చేయని ఆగడాలు లేవు. ఆ రాక్షసుని ఆగడాలకు భయపడిన దేవతలు ఆదిశక్తిని ప్రార్థించారు.

### గాయత్రీ ప్రభావమే రక్షణ
అమ్మవారు ప్రత్యక్షమై అరుణాసురుడు తన భక్తుడని గాయత్రీ మంత్రం జపిస్తున్నంత వరకు అతన్ని ఎవరూ ఏమీ చేయలేరని చెబుతుంది. తర్వాత దేవతలు దేవగురువు బృహస్పతిని అరుణాసురుని దగ్గరికి పంపిస్తారు. అరుణాసురుడు దేవ గురువు బృహస్పతి రాకకు ఆశ్చర్యపోగా, బృహస్పతి అరుణాసురునితో "మనమిద్దరం ఒకే అమ్మవారిని గాయత్రీ మంత్రంతో పూజ చేస్తున్నామని, కాబట్టి నా రాకలో వింత ఏమి లేదని" చెపుతాడు. అందుకు అరుణాసురుడు దేవతలు పూజ చేసే అమ్మవారిని నేను ఎందుకు పూజ చేయాలని అహంకరించి గాయత్రి మంత్రం జపాన్ని మానేస్తాడు. దానికి కోపించిన ఆదిశక్తి భ్రమర రూపం ధరించి అసంఖ్యాకంగా భ్రమరాలని సృష్టిస్తుంది. ఆ భ్రమరాలు అరుణాసురుడిని అతని సైన్యాన్ని సంహరిస్తాయి. ఆ విధంగా అరుణాసురునికి ఆరు కాళ్ల ప్రాణిచే మరణం సంభవిస్తుంది. అతడు పొందిన వరం ఇక్కడ పనికిరాకుండా పోతుంది.

### శ్రీశైలంలో శివుని మల్లికార్జునుడని ఎందుకు పిలుస్తారు?
శ్రీశైల క్షేత్రంలో శివుని మల్లిఖార్జునుడని పూజించడం వెనుక ఓ కథనం ఉంది. కృష్ణానది తీరంలో మల్లికాపుర మహారాజగు చంద్రకేతుడు సంతానం కోసం పరితపిస్తుండగా ఆ రాజుకు లేక లేక ఓ అమ్మాయి జన్మించింది. ఆమెకు చంద్రమతి అని నామకరణం చేశారు. ఆమె పుట్టిన తర్వాత రాజ పురోహితులు చంద్రకేతుని జైత్రయాత్ర ముహూర్తం పెట్టారు. చంద్రకేతుడు జైత్రయాత్రను మొదలుపెట్టి రాజ్య విస్తరణ కాంక్షతో కొన్నేళ్లపాటు అలా కొనసాగిస్తూనే ఉన్నాడు. అలా కొన్నేళ్లు గడిచిన తర్వాత చంద్రకేతుడు జైత్రయాత్ర ముగించి, తిరిగి మల్లికాపురానికి చేరుకున్నాడు.



### కూతురుపై చంద్రకేతుని దాష్టీకం
రాజ్యానికి తిరిగి వచ్చిన చంద్రకేతు తన అంతఃపురంలో తిరుగుతున్న అందమైన కన్యను చూసి మోహించాడు. ఆమెను ఎలాగైనా దక్కించుకోవాలని ఆమె వెంటపడ్డాడు. అది చూసిన అతని భార్య ఆమె మరెవరో కాదు, మీ కూతురు చంద్రమతి అని చెప్పినా చంద్రకేతుడు పట్టించుకోలేదు. చంద్రమతి చేతులు జోడించి 'నేను మీ కుమార్తెను. వదిలిపెట్టండి' అని వేడుకున్నా, చంద్రకేతుడు కామకాంక్షతో ఆమెను లోబరుచుకోడానికి ప్రయత్నించాడు.

### జంగమయ్యను శరణు వేడిన చంద్రమతి
తండ్రి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో చంద్రమతి బ్రహ్మగిరిని వదిలి కృష్ణా నది దాటి కొండల్లోకి పరుగు తీసింది. అక్కడ ఓ గుహలో తలదాచుకుంది. దీంతో ఆమె కోసం చంద్రకేతుడు ఆ గుహ బయటే మాటువేశాడు. శివ భక్తురాలైన చంద్రమతి మరో దారి లేక తండ్రి నుంచి తనను కాపాడాలని శివుడిని మల్లెపూలతో పూజించింది.

### పాతాళగంగ పచ్చగా ఇందుకే!
చంద్రమతి మొరాలకించిన శివుడు చంద్రకేతుడిని ఆకుపచ్చ శిలగా మార్చేశాడు. ఆ శిల దొర్లుకుంటూ పాతాళగంగలో పడింది. అందువల్లే అక్కడి నీరు పచ్చగా ఉంటుందని భక్తులు నమ్ముతారు. అనంతరం శివుడు మల్లికాపురమును నిర్మూలిస్తాడు. ఆనాటి నుంచి శివునికి మల్లిఖార్జునుడనే నామధేయం ఏర్పడిందని ఆలయ స్థల పురాణం ద్వారా మనకు తెలుస్తోంది.

### ఆలయ విశేషాలు
శ్రీమల్లికార్జునుని దేవాలయంలో మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగంగా పూజలందుకుంటున్నాడు. నాలుగు మండపములతో అపూర్వమైన శిల్ప సంపదతో అలరారే అందమైన దేవాలయము శ్రీశైలం. శ్రీశైలంలో మల్లిఖార్జునుని ఆలయంతో పాటుగా మరెన్నో దర్శనీయ స్థలాలు కలవు. అవేమిటో చూద్దాం.

### శక్తి పీఠం కూడా
శ్రీశైలం అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా భాసిల్లుతోంది. ఇక్కడ వెలసిన అమ్మవారు భ్రమరాంబికా దేవి. ఈ దేవాలయంలో గర్భాలయ వెనుక భాగమున గోడకు చెవి ఆన్చి వింటే ఝుమ్మనే భ్రమర నాదం వినిపించడం ఇక్కడి ప్రత్యేకత.

### సాక్ష్యమిచ్చే సాక్షి గణపతి
శ్రీశైలానికి 3 కిమీల దూరంలో ఉన్న సాక్షి గణపతి ఆలయం కూడా తప్పకుండా సందర్శించాల్సిన ప్రాంతం. ఇక్కడ గణపతిని దర్శిస్తే స్వామి శివునికి ఫలానా భక్తుడు శ్రీశైలానికి వచ్చాడని సాక్ష్యం చెబుతాడట! లేకుంటే మనం శ్రీశైలం వెళ్లిన దర్శన ఫలం దక్కదని విశ్వాసం.

### మనోహర గుండం
శ్రీశైలంలో తప్పకుండా చూడవలసిన వాటిలో ఇది ఒకటి. దీనిలో గొప్పతనం ఏమిటంటే చాలా స్వచ్ఛమైన నీరు ఈ గుండములో ఉంటుంది.

### పంచ పాండవుల దేవాలయాలు
పాండవులు మల్లికార్జునుని దర్శించుకొని వారి పేరున అయిదు దేవాలయాలను ప్రధాన దేవాలయ వెనుక భాగమున నిర్మించి శివలింగములను ప్రతిష్ఠించిరి. శ్రీశైలం వెళ్లిన వారు ఈ పంచపాండవులు ఆలయాలను కూడా తప్పకుండా దర్శించుకోవాలి.

### వృద్ధ మల్లికార్జున లింగం
శ్రీశైలం ఆలయంలోని వృద్ధ మల్లికార్జున లింగం ముడతలు పడిన ముఖంలా ఉన్న శివ లింగం. దీనిని కూడా తప్పకుండా దర్శించుకోవాలి.

### పాతాళ గంగ
పాతాళ గంగ వద్ద నీరు నీలంగా కాక పచ్చగా ఉంటుంది. నీటి క్రింద బండలపై నాచు నిలచి సూర్య కిరణాల వెలుగు వల్ల పచ్చగా కానవస్తుంది. అయితే అందరూ నీటి క్రింద గల దీన్ని పచ్చల బండ అని వ్యవహరిస్తారు.

### జన్మరాహిత్యం శ్రీశైల శిఖర దర్శనం
శ్రీశైల క్షేత్ర దర్శనంలో అత్యంత ప్రత్యేకమైనది, ఈ శ్రీశైల శిఖరం. శ్రీశైల శిఖర దర్శనం చేసుకుంటే పునర్జన్మ ఉండదని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. ఈ ప్రాంతం నుంచి దూరంగా ఉన్న ఆలయ శిఖరాన్ని దర్శనం చేయగలిగితే పునర్జన్మ ఉండదని, జన్మరాహిత్యం కలుగుతుందని భక్తుల నమ్మకం.

### పాలధార, పంచధారలు
సాక్షి గణపతి గుడికి మధ్యగా హటకేశ్వరానికి సమీపాన అందమైన లోయలో ప్రశాంత ప్రదేశంలో జగద్గురు శంకరాచార్య తపమాచరించిన ప్రదేశం ఉంది. ఇక్కడ శిలపై శంకరుని పాదముద్రలు ఉన్నాయి. ఈ కొండ పగుళ్ల నుంచి పంచధారలతో ఉరికివచ్చే జలాలు చల్లగా ఏ కాలంలోనైనా ఒకే మాదిరిగా ప్రవహిస్తూ ఒక్కొక్క ధార ఒక్కొక్క రుచితో ఉండటం ఇక్కడి ప్రత్యేకత. ఒక ధార నుంచి నీరు త్రాగి, ఇంకో ధార నుంచి నీరు త్రాగితే రుచిలో మార్పు తెలుస్తుంది.

### హటకేశ్వరం
శ్రీశైలమల్లికార్జునదేవస్థానమునకు మూడు కిలోమీటర్ల దూరంలో కల మరొక పుణ్యక్షేత్రం హటకేశ్వరం. ఇక్కడ పరమశివుడు అటిక అంటే ఉట్టి, కుండ పెంకులో వెలియడంతో ఈ ఆలయంలోని ఈశ్వరుని అటికేశ్వరుడు అనేవారు రానురాను అదే మెల్లగా హాటికేశ్వర స్వామిగా మారిపోయింది.

### ఇష్టకామేశ్వరీ క్షేత్రం
నల్లమల అడవుల్లో ఉన్న ఇష్ట కామేశ్వరి ఆలయం గురించి అతి కొద్దిమందికి మాత్రమే తెలుసు. మహిమాన్వితమైన ఇష్టకామేశ్వరి దేవి పేరుతో శ్రీశైల క్షేత్రంలో తప్ప దేశంలో మరెక్కడా ఇలాంటి ఆలయం కనిపించదు. ఇక్కడ అమ్మవారి నుదురు తాకితే మెత్తగా మనిషి నుదురు లాగా ఉంటుంది. ఎంతో అదృష్టం ఉంటే తప్ప అమ్మవారి దర్శనం చేసుకోలేమని భక్తుల విశ్వాసం.

### పూజోత్సవాలు
శ్రీశైలంలో ప్రతి నిత్యం లక్షలాది మంది భక్తులతో సందడిగా ఉంటుంది. ముఖ్యంగా కార్తికమాసం, మహాశివరాత్రి సమయంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. శరన్నవరాత్రి ఉత్సవాలు కూడా ఎంతో వైభవంగా జరుగుతాయి. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ప్రతిరోజూ త్రికాల పూజలు, అభిషేకాలు, స్పర్శ దర్శనం, ధూళి దర్శనం వంటి పూజలతో శ్రీశైలం నిత్యకల్యాణం పచ్చతోరణం అన్నట్లుగా ఉంటుంది. అంతేకాదు తిరుమల ఆలయంలో మాదిరిగానే ఇక్కడ కూడా ప్రతిరోజూ కళ్యాణం జరుగుతుంది. అయితే శ్రీశైలంలో శివపార్వతుల కళ్యాణం సాయంత్రం జరగడం విశేషం. పరమ పవిత్రమైన ఈ కార్తిక మాసంలో కేవలం దర్శించినంత మాత్రాన్నే మోక్షాన్ని ప్రసాదించే శ్రీశైల క్షేత్రాన్ని, మనసులో స్మరించినా చాలు దర్శనఫలం లభిస్తుందని విశ్వాసం.





# భలే,, కృష్ణుడి కమనీయ



# గానాల విందు..

# ఆద్యంతం భలే పసందు..!

**అలరించిన సూపర్ స్టార్ కృష్ణ పాటల గానామృతం.. - ప్రత్యేకంగా నిలిచిన గాయనీ గాయకుల పాటలు..**

**శ్రీ సరస్వతి కళాపీఠం ఆధ్వర్యంలో కార్యక్రమం.. -సూపర్ స్టార్ కృష్ణకు ఘన నివాళి..**

**ముఖ్య అతిథులుగా ఎండి ఖాదర్ గోరి,దిడ్డి రాంబాబు, ప్రొడ్యూసర్ సిరాజ్, కృష్ణ అభిమానులు..**

**ఎస్.ఎస్.కే.పి అధినేత్రి మధిర రోజా తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం..**

**డొక్కా సీతమ్మ సినిమాలో "రోజా మదిర"కు పాట పాడే అవకాశం కల్పించిన ప్రొడ్యూసర్స్ సిరాజ్, ఖాదర్ గోరి..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఘణా ఘన సుందరా అంటూ భక్తిపారవశ్యంలో ముంచెత్తారు..నమస్తే సుస్వాగతం..అంటూ అభిమానులను ఆహ్వానించారు.. విశాల గగనంలో చందమామను చూస్తూ..చుక్కల తోటలో విహరింప చేశారు..చాంగు భళా బాగుంది కదా తమ జోరు..అంటూ అభిమానులు మెచ్చేలా.. వందనాలు.. వందనాలు అంటూ ప్రేక్షకులు చప్పట్లు కొట్టేలా సాగిన సూపర్ స్టార్ "భలే కృష్ణుడి" గానామృతం ఆద్యంతం కన్నుల విందు చేసింది..శ్రీ సరస్వతి కళాపీఠం (ఎస్.ఎస్.కే.పి) ఆధ్వర్యంలో నిర్వాహకులు ఈలపాట గాన కోకిల రోజా మధిర,ఎంవిజీవి రావు దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్,నట శేఖర్ కృష్ణ సినిమాలోని అద్భుతమైన పాటలను కళాకారులు ఆవిష్కరించారు. ప్రముఖ ఈల గాయనీయమని రోజా మధిర, కళాకారుడు, గాయకుడు జర్నలిస్టు ఎం.డి ఖాజాపాషా (కేపీ)తోపాటు రత్న కుమారి,రమణి, మాధవి,శ్రీరాణి, చందన,జనశ్రీ రెడ్డి, రామానంద,ప్రసాద్, కృష్ణ విహారి,మోహన్, ప్రణయ్,చిరంజీవి, క్రాంతి,ప్రేమ్ రాజ్,ట్రాక్ సుదర్శన్ తదితరులు ఆలపించిన పాటలు ఎంతగానో అలరించాయి. ముందుగా సూపర్ స్టార్ కృష్ణకు నివాళులు అర్పించిన ముఖ్య, విశిష్ట అతిథులు కృష్ణ మహేష్ ప్రజా సేన ఆల్ ఇండియా అధ్యక్షులు ఎండి ఖాదర్ గోరి, మరో సీనియర్ అభిమాని మాజీ కార్పొరేటర్ దిడ్డి రాంబాబు,డొక్కా సీతమ్మ సినీ ప్రొడ్యూసర్ సిరాజ్, పద్మాలయ స్టూడియో పిఆర్ఓ శర్మ, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు భావనారాయణ, విశిష్టాథితులు పరుచూరి విజయలక్ష్మి, విదుషిమని ప్రసూన ఇంకా హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల నుండి కృష్ణ ముఖ్యమైన అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.సినీ రంగానికి సూపర్ స్టార్ కృష్ణ ఆయన చేసిన సేవలను,సినీ రంగంలో ఆయన సాహసాలను కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆల్ ఇండియా కృష్ణ ప్రజాసేన అధ్యక్షులు ఎండి ఖాదర్ గోరి మాట్లాడుతూ, చిన్నతనం నుండి సూపర్ స్టార్ కృష్ణ గారు అంటే తనకు ఎంతో అభిమానం అని,ఆయన పాటలు ఎన్నిసార్లు విన్న పరవశించి పోతుంటానని అన్నారు.కృష్ణ 3వ వర్ధంతిని పురస్కరించుకొని ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు. హీరో కృష్ణ పాటలను ఆలపించిన ప్రతి ఒక్కరిని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు.శ్రీ సరస్వతి కళాక్షేత్రం నిర్వాహకురాలు త్రిబుల్ ఆర్ఎం లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ముందుగా సూపర్ స్టార్ కృష్ణకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

### ఈ పాటలూ.. పంచామృతమే..

హీరో కృష్ణ పాటలు మాత్రమే కాకుండా ఇతర పాటలతో కూడా కేపిఅలరించారు.ఇతర గాయని మణులు కూడా ఆయా పాటలకు తమ గాత్రాన్ని అందించారు. శ్రీరాణి కలిపి పాడిన సూపర్ స్టార్ కృష్ణ పాటలు ఎంతగానో అలరించాయి.గాయని గాయకులు అనేక పాటలు పాడి ఆకట్టుకున్నారు. అదేవిధంగా సోలోగా ముద్దమందారం సినిమాలోని ముద్దుకే ముద్దొచ్చే మందారం.. అనురాగ దేవత నీవే, నవ్వుతూ బతకాలి రా తమ్ముడు పాటలతో పాటు ప్రసాద్ పాడిన నా పేరు బికారి,వంటి పాటల ద్వారా ఆకట్టుకున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగు సినీ రంగానికి సేవలు అందించి ఉన్నత స్థాయికి తీసుకువెళ్లిన సూపర్ స్టార్ కృష్ణకు గాన కళాకారులంతా కలిసి ఆయన పాటల రూపంలో ఇచ్చిన ఘన నివాళి ఓ మధురానుభూతిగా మిగిలిపోతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

### డొక్కా సీతమ్మలో రోజా మధిరకు ఛాన్స్

కార్యక్రమానికి హాజరైన డొక్కా సీతమ్మ సినిమా ప్రొడ్యూసర్స్ సిరాజ్, ఎండి ఖాదర్ గోరిలు రోజా మధిరకు ఒక పాట పాడే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు కార్యక్రమంలో ప్రకటించారు.సూపర్ స్టార్ కృష్ణ గారి పాటలను ఎంతో అద్వితీయంగా పాడి ఆయనకు అంకితం చేయడం వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకోవడం ఎంతగానో నచ్చిందని శ్రీ సరస్వతి కళా పీఠం నిర్వాహకులకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడు శ్రీ సరస్వతి కళా పీఠానికి కృష్ణ మహేష్ ప్రజాసేన సంఘం తరపున సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు.తమ నిర్మిస్తున్న డొక్కా సీతమ్మ సినిమాలో రోజా మదిరకు ఒక పాట పాడే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టు కేపీకి, రోజా మధిరకు రాబోయే తదుపరి చిత్రాలలో నటనకు అవకాశం కల్పిస్తామని తెలిపారు.



### పాటల పూతోటలో ఎస్.ఎస్.కే.పి బృందం..

ఏ పాట పాడిన తన అద్భుతమైన గానంతో అలరించడం గాయని గాయకుల ప్రత్యేకత. అలాంటిది ఎంతగానో ప్రజలు అభిమానించే సూపర్ స్టార్ కృష్ణ పాటలు అంటే ఇంకా వేరే చెప్పాలా..ప్రతి పాటతో తమదైన శైలిలో మ్యాజిక్ పై గాన బృందంతో కలిసి అభిమానులను అలరించారు. కార్యక్రమంలో భాగంగా అందరూ ఎంచుకున్న పాటలు కూడా కృష్ణ కెరియర్ లోనే ఆల్ టైం హిట్స్..ముందుగా భక్తతుకారం సినిమాలోని ఘణా ఘన సుందర భక్తి పాటతో మొదలుపెట్టిన తరువాత కిరాయి కోటిగాడు సినిమాలోని నమస్తే సుస్వాగతం పాటతో హీరో కృష్ణ పాటలకు శ్రీకారం చుట్టారు.గాయని రోజాతో కలిసి ఈ పాటను ఆలపించారు. ఇక తర్వాత మహాబలుడు సినిమాలోని విశాల గగనంలో చందమామ పాటను గాయని రత్న కుమారితో కలిసి ఆలపించారు.గాయని మాధవి తో కలిసి కురుక్షేత్రం సినిమాలోని మ్రోగింది కళ్యాణ వీణ, పచ్చని కాపురం సినిమాలోని వెన్నెలైనా చీకటైనా.. చుట్టాలున్నారు జాగ్రత్త సినిమాలోని రెక్కలు తొడిగి రెపరెపలాడి.. నెంబర్ వన్ సినిమాలోని సాంగ్ చాంగ్ భళా బాగుంది కదా తమ జోరు.. ఏజెంట్ గోపి చిత్రంలోని హంస భలే రామచిలక ఓలమ్మి.. మాటలతో ఆకట్టుకున్నారు. శ్రీరాణితో కలిసి చుక్కల తోటలో ఎక్కడున్నావో పాటతో పాటు సింహాసనం చిత్రంలోని వాహ్వా నీ యవ్వనం.. ప్రజారాజ్యం చిత్రంలోని గోపాలుడు వస్తే గోపెమ్మ నవ్వే..వంటి పాటలు పాడారు.. ఆకాశంలో ఒక తార రోజా మధిరతో పాడగా అదే విధంగా ఇలా గానంతో అన్నదమ్ముల సవాల్ నాకోసమే నీవున్నది పాట అలరించారు.ఇక సోలోగా కుమార రాజా సినిమాలోని అనురాగ దేవత నీవే.. మాయదారి మల్లిగాడు సినిమాలోని నవ్వుతూ బ్రతకాలి రా.. పాటలతో దుమ్మురేపారు.ఈ సందర్భంగా శ్రీ సరస్వతి కళా పీఠం తరపున ముఖ్య అతిథులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా గాయని గాయకులకు ఎండి ఖాదర్ గోరి ప్రత్యేక సన్మానాలు చేసి అభినందించారు.

















ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# తొలి టెస్టులో ఘోర పరాజయం...

## డబ్ల్యూటీసీ పట్టికలో టీమిండియా డౌన్



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్‌పై 30 పరుగుల తేడాతో చారిత్రక విజయం సాధించిన సఫారీ జట్టు, పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా ఖాతాలో 24 పాయింట్లు చేరగా, వారి పర్సంటేజ్ ఆఫ్ పాయింట్స్ (%ాజు%) 66.67కి పెరిగింది. మరోవైపు ఈ ఓటమితో టీమిండియా నాలుగో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత పీసీటీ 54.17గా ఉంది. ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతుండగా, శ్రీలంక మూడో స్థానానికి పరిమితమైంది.స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై జరిగిన ఈ ఉత్కంఠ పోరులో దక్షిణాఫ్రికా అన్ని విభాగాల్లోనూ అద్భుత ప్రదర్శన చేసింది. ఈ విజయంతో రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అంతేకాకుండా, భారత గడ్డపై 2010 తర్వాత సఫారీలకు ఇదే తొలి టెస్టు విజయం కావడం గమనార్హం.

124 పరుగుల స్వల్ప లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్, సఫారీ స్పిన్నర్ల ధాటికి 93 పరుగులకే కుప్పకూలింది. స్పిన్నర్ సైమన్ హార్మర్ (4/21) మరోసారి తన మాయాజాలంతో భారత బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టగా, కేశవ్ మహారాజ్ కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టాడు. లెఫ్టార్మ్ సీమర్ మార్కో యన్సెన్ ఓపెనర్లను పెవిలియన్ చేర్చడంతో భారత్ ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. మెడ గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ మ్యాచ్‌కు దూరమవడం కూడా జట్టుపై ప్రభావం చూపింది.వాషింగ్టన్ సుందర్ (31), అక్షర్ పటేల్ (26) కాసేపు పోరాడినప్పటికీ, కీలక సమయంలో సుందర్‌ను మార్క్రమ్, అక్షర్‌ను కేశవ్ మహారాజ్ ఔట్ చేయడంతో భారత ఓటమి ఖాయమైంది. ఈ విజయంతో దక్షిణాఫ్రికా క్యాంప్‌లో సంబరాలు అంబరాన్నంటాయి.

అంతకుముందు, రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా అద్భుత పోరాట పటిమ కనబరిచాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, మరో ఎండ్‌లో క్రీజులో పాతుకుపోయి అజేయంగా 55 పరుగులు చేశాడు. 91 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును ఆదుకున్నాడు. కార్బిన్ బాష్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు కీలకమైన 44 పరుగులు జోడించి, జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. ఈ భాగస్వామ్యమే మ్యాచ్ ఫలితాన్ని నిర్దేశించింది. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లోనూ 4 వికెట్లు తీసిన సైమన్ హార్మర్, మొత్తంగా 8 వికెట్లతో దక్షిణాఫ్రికా విజయంలో కీలక పాత్ర పోషించాడు.

ఈ ఏడాది ఆరంభంలో లార్డ్స్‌లో ఆస్ట్రేలియాను ఓడించి డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచిన దక్షిణాఫ్రికా, ఇప్పుడు భారత గడ్డపై అవే ఫామ్‌ను కొనసాగించడం వారి ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు శనివారం నుంచి గువహటిలోని ఏసీఏ స్టేడియంలో ప్రారంభం కానుంది.

# టెస్టుల్లో పంత్ సరికొత్త చరిత్ర..



టీమిండియా వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. భారత మాజీ డ్యాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉన్న అత్యధిక సిక్సర్ల రికార్డును పంత్ అధిగమించాడు. దక్షిణాఫ్రికాతో కోల్‌కతా వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో కేశవ్ మహారాజ్ బౌలింగ్‌లో లాంగ్-ఆన్ మీదుగా భారీ సిక్సర్ బాదిన పంత్, ఈ ఫార్మాట్‌లో 92వ సిక్సర్‌ను నమోదు చేశాడు. దీంతో 91 సిక్సర్లతో ఉన్న సెహ్వాగ్ రికార్డు బద్దలైంది. ఇదే మ్యాచ్‌లో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయంతో మైదానాన్ని వీడాడు. కేవలం మూడు బంతులు ఆడిన తర్వాత మెడ నొప్పితో ఇబ్బంది పడటంతో అతడు రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు.

# శుభ్‌మన్ గిల్‌కు గాయం!



సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ నొప్పితో మైదానం వీడాడు. వాషింగ్టన్ సుందర్(29) ఔటైన వెంటనే నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన శుభ్‌మన్ గిల్ మూడు బంతులకే పెవిలియన్ బాట పట్టాడు. తొలి రెండు బంతులను డాట్ చేసిన గిల్.. మూడో బంతిని స్లాగ్ స్వీప్ షాట్‌తో బ్యాక్‌వార్డ్ స్క్వేర్ దిశగా బౌండరీ బాదాడు. అయితే ఈ షాట్ ఆడిన అనంతరం అతను మెడ నొప్పితో బాధపడ్డాడు. ఫిజియోలు వచ్చి మాట్లాడగా.. బ్యాటింగ్ చేయలేనని చెప్పాడు. దాంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. అయితే శుభ్‌మన్ గిల్‌కు నిద్రలో మెడ పట్టేసినట్లు తెలుస్తుంది. అయినా జట్టు కోసం అతను బ్యాటింగ్ చేసేందుకు ప్రయత్నించాడు. కానీ తన వల్ల కాకపోవడంతో రిటైర్డ్ హర్ట్‌గా బరిలోకి దిగాడు. మెడ నొప్పి కాస్త తగ్గిన తర్వాత శుభ్‌మన్ గిల్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగే ఛాన్స్ ఉంది. శుభ్‌మన్ గిల్ వెనుదిరగడంతో రిషభ్ పంత్ బ్యాటింగ్‌కు వచ్చాడు.తనదైన బ్యాటింగ్‌తో దూకుడుగా ఆడిన అతన్ని కార్బిన్ బోష్ తెలవైన బంతితో కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో రోజు ఆట లంచ్ బ్రేక్ సమయానికి భారత్ 45 ఓవర్లలో 4 వికెట్లకు 138 పరుగులు చేసింది. భారత్ ఇంకా 21 పరుగుల వెనుకంజలో ఉంది. క్రీజులో జడేజా(11 బ్యాటింగ్)తో పాటు ధ్రువ్ జురెల్(5 బ్యాటింగ్) ఉన్నాడు.

# 10 ఫ్రాంచైజీల రిటెన్షన్ లిస్టు విడుదల




ఐపీఎల్ 2026 సీజన్ మినీ వేలం నేపథ్యంలో 10 ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను ప్రకటించాయి. ఈ వివరాలను అధికార బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్ వేదికగా వెల్లడించారు. పది జట్లు తమకు అవసరమైన ఆటగాళ్లను రిటైన్ చేసుకొని భారంగా మారిన ప్లేయర్లను వేలంలోకి వదిలేసాయి. అత్యధికంగా కేకేఆర్ 10 మంది ఆటగాళ్లను వదిలేయగా.. అత్యల్పంగా పంజాబ్ కింగ్స్ ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిలీజ్ చేసింది. దాంతో డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరగనున్న వేలంలో కేకేఆర్ అత్యధికంగా రూ.64.3 కోట్ల పర్స్ మనీతో బరిలోకి దిగనుంది. అత్యధికంగా కేకేఆర్ 10 మంది ఆటగాళ్లను వదిలేయగా.. అత్యల్పంగా పంజాబ్ కింగ్స్ ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిలీజ్ చేసింది. దాంతో డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరగనున్న వేలంలో కేకేఆర్ అత్యధికంగా రూ.64.3 కోట్ల పర్స్ మనీతో బరిలోకి దిగనుంది. 2. చెన్నై సూపర్ కింగ్స్ రిలీజ్ లిస్ట్: రాహుల్ త్రిపాఠి, వాన్ష్ బేడీ, ఆంద్రూ సిద్దార్థ్, రచిన్ రవీంద్ర, సామ్ కరణ్, దీపక్ హుడా, విజయ్ శంకర్, షేక్ రషీద్, కమలేష్ నాగర్‌కోటి, మతీష పతీరణ. రిటైన్ లిస్ట్: రుతురాజ్ గైక్వాడ్(కెప్టెన్), ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్, మహేంద్ర సింగ్ ధోనీ, ఉర్విల్ పటేల్, సంజూ శాంసన్(ట్రేడ్ ఇన్), దేవాన్ కాన్వే, రవీంద్ర జడేజా, శివమ్ దూబే, జేమీ ఓవర్టన్, రామకృష్ణ ఘోష్, నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, గుర్జన్‌ప్రీత్ సింగ్, నాథన్ ఎల్లిస్, శ్రేయస్ గోపాల్, ముఖేష్ చౌదరి. 3. సన్‌రైజర్స్ హైదరాబాద్ రిలీజ్ లిస్ట్: అభినవ్ మనోహర్, అథర్వ టైడ్, సచిన్ బేబీ, వియాన్ మల్డర్, మహమ్మద్ షమీ, సిమర్జిత్ సింగ్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపాలను రిటైన్ లిస్ట్: ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, ఆర్ సమరన్, ఇషాన్ కిషన్, హెన్రీచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, హర్ష్ దూబే, కామిందు మెండీస్, హర్షల్ పటేల్, బ్రైడన్ కార్స్, ప్యాట్ కమిన్స్, జయదేవ్ ఉనాద్కత్, ఇషాన్ మలింగా, జీషన్ అన్సారీ. 4. లక్నో సూపర్ జెయింట్స్ రిలీజ్ లిస్ట్: ఆర్యన్ జుయల్, డేవిడ్ మిల్లర్, యువరాజ్ చౌదరీ, రాజ్‌వర్ధన్ హంగార్గేకర్, శార్దూల్ ఠాకూర్(ట్రేడ్ ఔట్), ఆకాష్ దీప్, రవి బిష్ణోయ్, షమర్ జోసెఫ్‌రిటైన్ లిస్ట్: అబ్దుల్ సమద్, ఆయుష్ బదోని, ఎయిడెన్ మార్క్‌రమ్, మాథ్యూ బ్రిట్జ్‌కే, హిమ్మత్ సింగ్, రిషభ్ పంత్, నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్, షెహ్‌బాజ్ అహ్మద్, అర్షిన్ కులకర్ణి, మహమ్మద్ షమీ(ట్రేడ్ ఇన్), మయాంక్ యాదవ్, ఆవేష్ ఖాన్, ఎమ్ సిద్దార్థ్, దిగ్వేష్ రతి, ప్రిన్స్ యాదవ్, ఆకాష్ సింగ్.5. ఢిల్లీ క్యాపిటల్స్ రిలీజ్ లిస్ట్: ఫాఫ్ డుప్లెసిస్, జాక్ ఫ్రెజర్ మెక్‌గర్క్, డోనావన్ ఫెర్రెరా(ట్రేడ్ ఔట్), సెదిఖుల్లా అటల్, మానవ్ కుమార్, మోహిత్ శర్మ, దర్షన్ నల్కండే రిటైన్ లిస్ట్: ట్రిస్టన్ స్టబ్స్, సమీర్ రిజ్వీ, కరుణ్ నాయర్, కేఎల్ రాహుల్, అభిషేక్ పోరెల్, అక్షర్ పటేల్, అషుతోష్ శర్మ, విప్రజ్ నిగమ్, మాదవ్ తివారి, త్రిపుర విజయ్, అజయ్ మండల్, కుల్దీప్ యాదవ్, మిచెల్ స్టార్క్, టీ నటరాజన్, ముఖేష్ కుమార్, దుష్మంత్ చమీరా 6. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రిలీజ్ లిస్ట్: స్వస్తిక్ చికరా, మయాంక్ అగర్వాల్, టీమ్ సిఫెర్ట్, లియామ్ లివింగ్ స్టోన్, మనోజ్ భాండగే, లుంగి ఎంగిడి, బ్లెస్సింగ్ ముజర్బానీ, మోహిత్ రతీ రిటైన్ లిస్ట్:రజత్ పటీదార్(కెప్టెన్), విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, ఫిల్ సాల్ట్, జితేశ్ శర్మ, కృనాల్ పాండ్యా, స్వప్నిల్ సింగ్, టీమ్ డేవిడ్, రొమారియో షెఫర్డ్, జాకోబ్ బెతెల్, జోష్ హాజెల్ వుడ్, యశ్ దయాల్, భువనేశ్వర్ కుమార్, నువాన్ తుషార, రసిక్ సలామ్, అభినందన్ సింగ్, సుయాశ్ శర్మ 7. రాజస్థాన్ రాయల్స్ రిలీజ్ లిస్ట్: కృనాల్ సింగ్ రాథోడ్, నితీష్ రాణా(ట్రేడ్ ఔట్), సంజూ శాంసన్(ట్రేడ్ ఔట్), వానిందు హసరంగా, మహీష్ తీక్షణ, ఫజలక్ ఫరూఖీ, ఆకాశ్ మద్వాల్, ఆశోక్ శర్మ, కుమార్ కార్తికేయ రిటైన్ లిస్ట్: యశస్వి జైస్వాల్, షిమ్రాన్ హెట్‌మైర్, వైభవ్ సూర్యవంశీ, శుభమ్ దూబే, లుహన్ డ్రీ ప్రిటోరియస్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, రవీంద్ర జడేజా(ట్రేడ్ ఇన్), సామ్ కరణ్(ట్రేడ్ ఇన్), డీ ఫెర్రెరియా(ట్రేడ్ ఇన్), జోఫ్రా ఆర్చర్, తుషార్ దేశ్‌పాండే, సందీప్ శర్మ, యుధ్‌వీర్ శర్మ, క్వేన్ మఫకా, నంద్రే బర్గర్. 9. పంజాబ్ కింగ్స్ రిలీజ్ లిస్ట్: జోష్ ఇంగ్లీస్, ఆరోన్ హర్డీ, గ్లేన్ మ్యాక్స్‌వెల్, కుల్దీప్ సేన్, ప్రవీణ్ దూబే రిటైన్ లిస్ట్: శ్రేయస్ అయ్యర్, నెహాల్ వధేరా, ప్రియాన్ష్ ఆర్య, శశాంక్ సింగ్, పైలా అవినాష్, హర్నూర్ పన్ను, ముషీర్ ఖాన్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, విష్ణు వినోద్, మార్కస్ స్టోయినీస్, మార్కో జాన్సెన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, సర్యాన్ష్ షెగ్దే, మిచెల్ ఓవెన్, అర్ష్‌దీప్ సింగ్, వైశాఖ్ విజయ్‌కుమార్, యశ్ ఠాకూర్, గ్జేవియర్ బార్ట్‌లెట్, లాకీ ఫెర్గూసన్, యుజ్వేంద్ర చాహల్, హర్‌ప్రీత్ బ్రార్. 10. ముంబై ఇండియన్స్ రిలీజ్ లిస్ట్: సత్య నారయణ రాజు, రీస్ టాప్లీ, కేఎల్ శ్రీజిత్, కర్ణ్ శర్మ, అర్జున్ టెండూల్కర్(ట్రేడ్ ఔట్), బెవాన్ జేకబ్స్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, లిజాడ్ విలియమ్స్, విఘ్నేష్ పుత్తూర్ రిటైన్ లిస్ట్: హార్దిక్ పాండ్యా, రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, నమన్ ధీర్, ట్రెంట్ బౌల్ట్, ర్యాన్ రికెల్టన్, దీపక్ చాహర్, విల్ జాక్స్, అశ్వని కుమార్, మిచెల్ సాంట్నర్, రాజ్ బవా, రాబిన్ మింజ్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్(ట్రేడ్ ఇన్), శార్దూల్ ఠాకూర్(ట్రేడ్ ఇన్), మయాంక్ మార్కండే(ట్రేడ్ ఇన్)

# అంధుల ప్రపంచకప్ లో పాక్ ను ఓడించిన భారత అమ్మాయిలు



అంధుల మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు తన జైత్రయాత్రను కొనసాగించింది. కొలంబోలోని బీఓఐ గ్రౌండ్స్‌లో తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి ఘన విజయం సాధించింది. అద్భుతమైన ఫీల్డింగ్, ఆ తర్వాత బ్యాటింగ్‌లో విధ్వంసకర ప్రదర్శనతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో టోర్నీలో వరుసగా ఐదో గెలుపును నమోదు చేసుకుని, అజేయంగా నిలిచింది. ఇప్పటికే సెమీఫైనల్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్న భారత్, ఈ గెలుపుతో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంది.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు పాక్ టాప్ ఆర్డర్ కుప్పకూలింది. కేవలం 23 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో బీ3 కేటగిరీ బ్యాటర్ మెహ్రీన్ అలీ (57 బంతుల్లో 66) ఒంటరి పోరాటం చేసింది. ఆమెకు మరో బీ3 బ్యాటర్ బుష్రా అష్రఫ్ (38 బంతుల్లో 44) చక్కటి సహకారం అందించడంతో పాకిస్థాన్ గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. అయితే, ఈ మ్యాచ్‌లో భారత ఫీల్డింగ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మన ఫీల్డర్లు కళ్లు చెదిరే రీతిలో ఏకంగా ఏడుగురు పాక్ బ్యాటర్లను రనౌట్ చేసి పాకిస్థాన్ పతనాన్ని శాసించారు. భారత బౌలర్లలో ఫులా సరెన్, అను కుమారి, గంగా కదం క్రమశిక్షణతో బౌలింగ్ చేసి పాక్ బ్యాటర్లపై ఒత్తిడి పెంచారు.అనంతరం 136 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు ఏ దశలోనూ తడబడలేదు. ఓపెనర్లు ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. ముఖ్యంగా, భారత కెప్టెన్ దీపిక టీసీ కేవలం 21 బంతుల్లోనే 214.29 స్ట్రైక్ రేట్‌తో 45 పరుగులు చేసి విజయానికి బలమైన పునాది వేసింది. ఆమె ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన అనేఖ దేవి పాక్ బౌలర్లపై విరుచుకుపడింది. కేవలం 34 బంతుల్లో 188.24 స్ట్రైక్ రేట్‌తో అజేయంగా 64 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చింది. పాకిస్థాన్ బౌలర్లు ఎంత ప్రయత్నించినా భారత బ్యాటర్ల జోరును అడ్డుకోలేకపోయారు. దీంతో భారత జట్టు సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. తన అద్భుతమైన బ్యాటింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన అనేఖ దేవికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. టోర్నమెంట్‌లో భాగంగా సోమవారం శ్రీలంక, ఆస్ట్రేలియా జట్ల మధ్య మరో కీలక మ్యాచ్ జరగనుంది.

## సన్‌రైజర్స్ హైదరాబాద్ రిటైన్ లిస్ట్ విడుదల



ఐపీఎల్ 2026 సీజన్ మినీ వేలానికి రంగం సిద్ధమైంది. డిసెంబర్ 16న అబుదాబి వేదికగా ఈ మినీ ఆక్షన్ జరిగే అవకాశం ఉంది. మినీ వేలానికి ముందు రిటెన్షన్ ప్రక్రియను ప్రారంభించిన భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)..రిటైన్, రిలీజ్ ఆటగాళ్ల జాబితాను సమర్పించేందుకు ఫ్రాంచైజీలకు నవంబర్ 15(శనివారం)న సాయంత్ర 5 గంటల వరకు డెడ్‌లైన్ విధించింది. దాంతో అధికార బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్, జియో హాట్‌స్టార్ వేదికగా 10 ఫ్రాంచైజీల రిటైన్, రిలీజ్ ఆటగాళ్ల జాబితా శనివారం విడుదలైంది.మాజీ ఛాంపియన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఏకంగా 8 మంది ఆటగాళ్లను రిలీజ్ చేసింది. గత సీజన్‌లో తీవ్రంగా నిరాశపర్చిన అభినవ్ మనోహర్, అథర్వ టైడ్, సచిన్ బేబీ, వియాన్ మల్డర్, మహమ్మద్ షమీ, సిమర్జిత్ సింగ్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపాలను వదిలేసింది. అయితే తమ కోర్ టీమ్‌ను మాత్రం ఆరెంజ్ ఆర్మీ రిటైన్ చేసుకుంది.రిలీజ్ చేసిన ఆటగాళ్ల జాబితాలో సిమర్జిత్ సింగ్ కాస్త మెరుగైన ప్రదర్శనే చేశాడు. కానీ అతన్ని కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ వదిలేయడం గమనార్హం. ఈ 8 మంది ఆటగాళ్లను వదిలేయడంతో సన్‌రైజర్స్ రూ.25.5 కోట్ల భారీ ధరతో వేలంలోకి వెళ్లనుంది. జట్టుకు భారమైన ఆటగాళ్లనే సన్‌రైజర్స్ హైదరాబాద్ వదులుకున్నట్లు అర్థమవుతుంది. హెన్రీచ్ క్లాసెన్‌ను వదిలేస్తుందని ప్రచారం జరిగినా సన్‌రైజర్స్ హైదరాబాద్ మాత్రం అతన్ని అంటిపెట్టుకుంది. ఒక్క ప్లేయర్‌ను కూడా సన్‌రైజర్స్ హైదరాబాద్ ట్రేడ్ చేసుకోలేదు. వేలానికి ముందు అయినా ట్రేడ్‌కు ప్రయత్నిస్తుందో లేదో చూడాలి.


కామాక్షి భాస్కర్ల

# హీరోల్లా మేమెందుకు చేయకూడదు?

అల్లరి నరేశ్, కామాక్షి భాస్కర్ల జంటగా నటించిన చిత్రం '12ఎ రైల్వే కాలనీ'. నాని కాసరగడ్డ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కామాక్షి భాస్కర్ల సినిమా విశేషాలను పంచుకున్నారు.

ఈ చిత్రం మంచి ప్రేమకథతో కూడిన ఒక బిగువైన కథనంతో సాగే సస్పెన్స్ థ్రిల్లర్ అని ఆమె తెలిపారు. "తర్వాత ఏం జరుగుతుందోనన్న ఆసక్తిని రేకెత్తిస్తూ సినిమా సాగుతుంది. ఇందులో నేను ఆరాధన అనే పాత్రలో కనిపిస్తాను. ఈ పాత్ర లేకపోతే ఈ కథే లేదు. సినిమా చూసిన తర్వాత ప్రతి ఒక్కరికీ నా పాత్ర గుర్తుండిపోతుంది" అని కామాక్షి ధీమా వ్యక్తం చేశారు.తన సినీ ప్రయాణం గురించి మాట్లాడుతూ .. విజయ్ సేతుపతి, శ్రీవిష్ణు, సుహాస్ వంటి హీరోలు అన్ని రకాల పాత్రలు చేస్తున్నారని, హీరోయిన్లు కూడా అలా ఎందుకు చేయకూడదని తాను సవాల్‌గా తీసుకుని విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటున్నానని తెలిపింది. గత ఐదేళ్లలో 'విరూపాక్ష', 'పొలిమేర' వంటి చిత్రాలు తనకు మంచి పేరు తెచ్చిపెట్టాయని పేర్కొంది.

# 'వారణాసి' కోసం లేటెస్ట్ టెక్నాలజీ వాడుతున్న రాజమౌళి

దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రం 'వారణాసి' కోసం సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. ఇప్పటివరకు భారతీయ సినిమాల్లో చూడని విధంగా ఈ చిత్రాన్ని పూర్తిగా అసలైన ఐమాక్స్ కెమెరాలతో చిత్రీకరిస్తున్నట్లు రాజమౌళి స్వయంగా వెల్లడించారు. ఈ టెక్నాలజీ ప్రేక్షకులకు మునుపెన్నడూ లేని సినిమాటిక్ అనుభూతిని అందిస్తుందని ఆయన తెలిపారు.

ఈ చిత్రానికి 'వారణాసి' అనే టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. హైదరాబాదులో నిన్న రాత్రి జరిగిన 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్‌లో చిత్ర టైటిల్‌తో పాటు 'వారణాసి యూనివర్స్' పేరుతో ఒక కాన్సెప్ట్ వీడియోను విడుదల చేశారు. దాదాపు నాలుగు నిమిషాల నిడివి ఉన్న ఈ వీడియో, అద్భుతమైన విజువల్స్‌తో ప్రేక్షకులను మరో ప్రపంచంలోకి తీసుకెళ్లింది. యుగాలు, ఖండాలు, సంస్కృతులను దాటి భూమి నుంచి అంతరిక్షం వరకు సాగే కథాంశాన్ని ఈ వీడియో ఆవిష్కరించింది.ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ, "ఇప్పటివరకు మనం సినిమాలను సాధారణ స్కోప్‌లో చిత్రీకరించి, దానిని ఐమాక్స్ ఫార్మాట్‌లోకి బ్లో అప్ చేసి చూపించేవాళ్లం. కానీ, వారణాసి చిత్రాన్ని మాత్రం నేరుగా అసలైన ఐమాక్స్ ఫార్మాట్‌లోనే చిత్రీకరించి విడుదల చేస్తున్నాం" అని వివరించారు. హై క్వాలిటీ వీఎఫ్ఎక్స్, గ్రాఫిక్స్‌తో పాటు ఈ అధునాతన టెక్నాలజీ కూడా తోడవడంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి.




# నవంబర్ 27నే

## ఆంధ్రా కింగ్ తాలూకా రిలీజ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటిస్తున్న తాజా చిత్రం 'ఆంధ్రాకింగ్' విడుదల తేదీలో మార్పు చోటు చేసుకుంది. ఈ సినిమాను ముందుగా ప్రకటించిన తేదీ కంటే ఒక రోజు ముందుగానే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అధికారికంగా ప్రకటించింది.

మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నవంబర్ 28న విడుదల చేయనున్నట్లు గతంలో తెలిపారు. అయితే, తాజాగా విడుదల తేదీలో మార్పు చేస్తూ నవంబర్ 27నే థియేటర్లలోకి తీసుకువస్తున్నట్లు కొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఈ సినిమాలో రామ్ సరసన భాగ్యశ్రీ భోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రముఖ నటుడు ఉపేంద్ర ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. అనుకున్న తేదీ కంటే ఒక రోజు ముందుగానే సినిమా విడుదల కానుండటంతో రామ్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా వరుస పరాజయాలతో సతమతమవుతున్న రామ్, ఈ సినిమాతో తప్పకుండా విజయం సాధించాలని పట్టుదలగా ఉన్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై అంచనాలను భారీగా పెంచాయి. ఈ నేపథ్యంలో రామ్ కెరీర్‌కు ఈ చిత్రం ఎంతో కీలకంగా మారింది.



# అదొక చేదు అనుభవం : మంచు లక్ష్మి

నటి, నిర్మాత మంచు లక్ష్మి తన జీవితంలో జరిగిన ఓ చేదు అనుభవాన్ని పంచుకున్నారు. 15 ఏళ్ల వయసులో పబ్లిక్ బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు తనకు లైంగిక వేధింపులు ఎదురయ్యాయని, ఆ భయంకర ఘటన తనను ఇప్పటికీ వెంటాడుతోందని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. సెలబ్రిటీ కుటుంబం నుంచి వచ్చిన తనకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే, సామాన్య మహిళల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందోనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నప్పుడు తాను ఎప్పుడూ సొంత వాహనంలోనే ప్రయాణించేదాన్నని, బాడీగార్డులు ఉండేవారని లక్ష్మి గుర్తుచేసుకున్నారు. అయితే, పరీక్షల హాల్ టికెట్ల కోసం స్కూల్ యాజమాన్యం విద్యార్థులను పబ్లిక్ బస్సులో తీసుకెళ్లిందని వెల్లడించారు. అదే తన మొదటి బస్సు ప్రయాణమని, ఎంతో ఉత్సాహంగా ఉన్న సమయంలో ఓ వ్యక్తి తనను అసభ్యంగా తాకడంతో షాక్‌కు గురయ్యానని ఆమె తెలిపారు.

ఆ క్షణంలో ఏం జరిగిందో కూడా తనకు అర్థం కాలేదని, భయంతో వణికిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం స్నేహితులతో పంచుకున్న తర్వాత కాస్త ధైర్యం వచ్చిందన్నారు. రోజూ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌లో ప్రయాణించే మహిళలు ఇలాంటి ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ మౌనంగా భరిస్తున్నారని ఆమె అన్నారు.ఎంతో మంది మహిళలు తమకు ఎదురయ్యే వేధింపుల గురించి బయటకు చెప్పుకోలేక మానసిక క్షోభ అనుభవిస్తున్నారని మంచు లక్ష్మి పేర్కొన్నారు. మహిళల భద్రత కోసం సమాజం బాధ్యత తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆమె పిలుపునిచ్చారు.



# తండ్రైన బాలీవుడ్ స్టార్ రాజ్ కుమార్ రావ్..

## పండంటి పాపకు జన్మనిచ్చిన పత్రలేఖ

ప్రముఖ బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావ్, ఆయన భార్య, నటి పత్రలేఖ దంపతులు తల్లిదండ్రులయ్యారు. పత్రలేఖ నిన్న పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఈ సంతోషకరమైన విషయాన్ని ఈ జంట సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తమ నాలుగో వివాహ వార్షికోత్సవం రోజునే ఈ శుభవార్తను వెల్లడించడం విశేషం.ఈ సందర్భంగా రాజ్ కుమార్ రావ్, పత్రలేఖ ఒక భావోద్వేగపూరితమైన పోస్ట్ పెట్టారు. "మా నాలుగో వివాహ వార్షికోత్సవం నాడు దేవుడు మాకు ప్రసాదించిన గొప్ప ఆశీర్వాదం ఇది. మా హృదయాలు ఆనందంతో నిండిపోయాయి" అని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ పోస్ట్ చూసిన పలువురు బాలీవుడ్ ప్రముఖులు, అభిమానులు వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. 'తల్లిదండ్రుల క్లబ్‌లోకి మీకు స్వాగతం' అంటూ కామెంట్లు పెడుతున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701643